Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు పసమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :23 | సంచిక :99 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | శనివారం 26 జులై 2025 | పేజీలు :12 | వేల రూ5 /-


## గ్రామ పంచాయితీల్లో
# పోటీకి కండిషన్స్....




**నల్గోండ, జూలై 25:**స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తి ఉన్నా.. ఇద్దరికంటే ఎక్కువగా పిల్లలు ఉండటంతో నైరాశ్యానికి గురవుతున్నారు. వారికి 1995 లో చేసిన పంచాయతీరాజ్ చట్టం గొడ్డలిపెట్టుగా మారింది. దానిని సవరించాలని గతంలో గత ప్రభుత్వాలకు విజ్ఞప్తులు వచ్చినప్పటికీ చొరవ తీసుకోలేదు. దీంతో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడల్లా గెలిచినవారిపై ఓడినవారు కోర్టులకు వెళ్లడం పరిపాటిగా మారింది. అయితే ప్రజాప్రభుత్వంపై ఆశావాహులు ఆశలు పెట్టుకున్నారు. మార్పులు చేసి తమకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని భావిస్తున్నారు. కోర్టుకు వెళ్తున్న ఘటనలు జనాభా నియంత్రణలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1995 మే 30న పంచాయతీరాజ్ చట్టంలోని 21వ పేజీలో 3వ అంశంగా చేర్చారు. దీంతో ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు కలిగినవారికి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని రద్దు చేశారు. అనర్హులుగా పేర్కొన్నారు. దీంతో చాలా మంది స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ వెనుకంజ వేస్తున్నారు. ఎవరైనా పోటీ చేసి విజేతలుగా నిలిచినా ఓటమిపాలైన వారు కోర్టుకు వెళ్తున్న ఘటనలు ఉన్నాయి. అవికూడా ప్రతిసారి ఎన్నికల సమయంలో నిత్యకృత్యమయ్యాయి. కోర్టులు కొన్ని సార్లు తీర్పును త్వరగా వెలువరిస్తే మళ్లీ వారు పై కోర్టులకు వెళ్తున్న సందర్భాలు ఉన్నాయి. వీటన్నింటికి చెక్ పెట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్ట సవరణను అసెంబ్లీ సమావేశాల్లో చేయడమేనని పలువురు పేర్కొంటున్నారు. అదే చట్టం చేసి 30 ఏళ్లుగడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సవరణ చేయలేదు. ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కు 1995 పంచాయతీరాజ్ చట్ట సవరణ చేయాలని విజ్ఞప్తులు వచ్చాయి. ఈ చట్టంతో పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లోనూ ఇద్దరుకంటే ఎక్కువ పిల్లలు ఉంటే అనర్హులు అని పేర్కొన్నారు. అయితే 2019లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ చట్ట సవరణ చేసి ఇద్దరు పిల్లలు అనే నిబంధనలు సడలించింది. దీంతో పోటీచేసేవారికి ఊరట లభించింది. కానీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేవారికి నిబంధనలు సడలించలేదు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు 1995 చట్టం చేసిన చంద్రబాబునాయుడుఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత సవరణ చేశారు. పోటీచేసేందుకు అవకాశం కల్పించారు. అదే డిమాండ్ తెలంగాణలో ఉన్నప్పటికీ గత ప్రభుత్వం చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి సైతం ఈ అంశాన్ని పలు సందర్భాల్లో తీసుకొచ్చినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సైతం ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉన్నాస్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పలువురు అభిప్రాయపడుతున్నారు. వారికో న్యాయం వీరికో న్యాయమా ఎంపీలు, ఎమ్మెల్స, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసేవారికి, నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేసే నేతలకు 1995చట్టంతో సంబంధం ఉండదు. వారికి ఎంతమంది పిల్లలు ఉన్నా అవకాశం కల్పిస్తారు. చట్టాలు సైతం చేస్తారు. కానీ గ్రామస్థాయిలో పోటీచేసే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అవకాశం కల్పించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారికి ఒకన్యాయం, కిందిస్థాయి వారికి మరోన్యాయమా అనేది సర్వత్రా చర్చజరుగుతుంది. ఈ సమావేశంలో 1995 పంచాయతీరాజ్ చట్టంకు సవరణలు చేసేలా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే అంశాన్ని చర్చిస్తారా? లేకుంటే గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలనే అవలంభిస్తారా? చంద్రబాబు చేసిన 1995 చట్టంనే కొనసాగిస్తారా? అనేది చూడాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సవరణ చేస్తే బాగుంటుందని పలువురు విజ్ఞప్తులు చేస్తున్నారు. కేబినెట్ పైనే స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకుసుముఖంగా ఉన్న ఆశావాహులు ఆశలు పెట్టుకున్నారు

## పంటల వివరాల నమోదులో 'సర్ డాటా' వినియోగానికి
# యూనివర్సిటీ ప్రతిపాదన

### ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం

**హైదరాబాద్ జూలై 25**:రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేసేందుకు ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందని, కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజానం మరియు ఇతర వసతులను ఉపయోగించి ఆగస్టు, సెప్టెంబర్ మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజానాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించారు.ఇంతకుముందు వివిధ సాంకేతిక సంస్థలతో జరిపిన సంప్రదింపులకు కొనసాగింపుగా జరిగిన ఈ సమావేశంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము ఇంతకుముందు synthetic aperture data ఆధారంగా స్విట్జర్లాండ్ సంస్థ భాగస్వామ్యంతో కలిసి చేసిన ప్రయోగాలను మరియు ఆ సాంకేతికత ఆధారంగా వానాకాలంలో పంటల నమోదులో వివిధ రాష్ట్రాలలో సాధించిన ఖచ్చితత్వాన్ని మంత్రివర్యులకు తెలియజేశారు.



అంతేకాకుండా వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఈ పంటకాలం నుంచే ప్రయోగాలు చేపట్టాలని ఉపకులపతికి మంత్రిగారు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మనకు అందుతున్న వివరాలను బట్టి శాటిలైట్ టెక్నాలజీ ద్వారా లభించే సమాచారం కంటే కూడా సెన్సార్ల ద్వారా అందే సమాచారం ద్వారా చీడపీడల నివారణ సమర్థవంతంగా నిర్వహించవచ్చని యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గౌరవ మంత్రివర్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డా. సమీరేందు మోహంతి మరియు శాస్త్రవేత్త డా. టి.ఎల్ నీలిమ, పరిశోధన సంచాలకులు డా. యం బలరాం, డిజిటల్ అగ్రికల్చర్ సెంటర్ డైరెక్టర్ డా. బి. బాలాజీ నాయక్ గారు పాల్గొన్నారు.

# ప్రధానిగా మోడీ రికార్డ్



**న్యూఢిల్లీ, జూలై 25:**భారత రాజకీయాల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన ఘనత సాధించారు. చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. జూలై 25, 2025 నాటికి ఎక్కువ కాలం భారత ప్రధానిగా ( 4,078 రోజులు) పనిచేసిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. గతంలో 1964 నుంచి 1977 మధ్య నిరంతరాయంగా దేశాన్ని అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా దివంగత ఇందిరా గాంధీ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిలవగా, ఆయన తర్వాత ప్రస్తుతం ప్రధాని మోదీ రెండో స్థానంలో నిలిచారు.స్వతంత్ర భారతదేశంలో జన్మించిన తొలి ప్రధానమంత్రి అయిన 74 ఏళ్ల మోదీ, గత ఏడాది జూన్‌లో వరుసగా మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మే 26, 2014న తొలిసారి అత్యున్నత పదవిలోకి అడుగుపెట్టిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడు, కాంగ్రెసేతర పార్టీ నుండి ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా నరేంద్ర మోదీ నిలిచారు.

ఇందిరా గాంధీని అధిగమించిన ప్రధాని మోదీ!

జూలై 25న శుక్రవారంతో ప్రధాని మోడీ వరుసగా మూడు పర్యాయాలు 4,078 రోజుల పదవి కాలాన్ని పూర్తి చేసుకున్నారు. దీంతో ఆయన భారతదేశంలో వరుసగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. జనవరి 24, 1966 నుండి మార్చి 24, 1977 వరకు వరుసగా 4,077 రోజులు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీని అధిగమించి ప్రధాని మోదీ రెండో స్థానంలోకి వచ్చారు.ఇందిరా గాంధీ జనవరి 14, 1980 నుండి అక్టోబర్ 31, 1984న ఆమె హత్యకు గురయ్యే వరకు ప్రధానమంత్రిగా కూడా పనిచేశారు. ఆమె తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆగస్టు 15, 1947 నుండి మే 27, 1964 వరకు 16 సంవత్సరాల 286 రోజులు ప్రధానిగా పనిచేసి, భారతదేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు.ప్రధానమంత్రి కాకముందు, 2001 నుండి 2014 వరకు అత్యధిక కాలం గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కూడా ప్రధాని మోదీ పనిచేశారు. ఆ తర్వాత దేశానికి ప్రధాని అయ్యారు. అయితే ప్రధానమంత్రిగా రెండు పదవీకాలాలను పూర్తి చేసుకొని వరకుసగా మూడోసారి కూడా ప్రధానిగా ఎన్నికైన మొదటి ఏకైక కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా కూడా నరేంద్ర మోదీ నిలిచారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు కూడా నరేంద్ర మోదీనే!

తొలిసారిగా 2014లో 272 సీట్లతో భారీ మెజారిటీతో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అప్పుడు మోదీ బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో 543 లోక్‌సభ స్థానాల్లో 303 గెలుచుకుని బీజేపీ తన సంఖ్యను మరింత మెరుగుపరుచుకుంది. అయితే 2024లో జరిగిన ఎన్నిల్లో బిజెపి సగం స్థానాలను కోల్పోయినప్పటికీ %చీణూ% భాగస్వాముల మద్దతుతో వరుసగా మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది దీంతో నరేంద్ర మోదీ మరోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

## నియోజకవర్గాల
# పునర్విభజన లేదు



**న్యూఢిల్లీ, జూలై 25**:తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశానికి సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం నాడు కొట్టివేసింది. ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాలు పెరుగుతాయని, రిజర్వేషన్లు పెంచినా.. మహిళలకు అధిక సీట్ల కేటాయింపులతోనూ ఇబ్బంది ఉండదని భావించిన పార్టీలకు నిరాశే ఎదురవుతోంది.ఏపీ విభజన చట్టం సెక్షన్ 26 ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన చేయాలని పిటిషనర్ పురుషోత్తం రెడ్డి కోరారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన కారణంగా ఆ సమయంలో ఏపీ విభజన చట్టంలోని అంశాలను పక్కన పెట్టారని పిటిషన్ లో పేర్కొన్నారు. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి పిటిషన్లను విచారణకు అనుమతిస్తే పలు రాష్ట్రాల్లోనూ నియోజకవర్గాల విభజన లాంటి మరెన్నో పిటిషన్లు దాఖలు అవుతాయని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. దాంతో తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్ విభజన అంశానికి తెరపడింది. ఇప్పట్లో ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్ విభజన లేదని స్పష్టమవుతోంది.

## వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ కు దూరం...

**హైదరాబాద్:**అవగాహన లేకపోవడంతో సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని పలువురు వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐ) నేతృత్వంలో ప్రజారోగ్య చైతన్యంలో భాగంగా 'కాంకర్ హెచ్పీవీ, క్యాన్సర్ కాంక్లేవ్ 2025' పేరుతో సదస్సు బేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్లో నిర్వహించారు. ఇండియన్ మెనోపాజ్ సొసైటీ ఆంకాలజీ కమిటీ చైర్పర్సన్ ప్రొ. ఎం.త్రిపురసుందరి అధ్యక్షతన వహించారు. గైనకాలజికల్ ఆంకాలజిస్ట్ డా.డి.లీల, గైనకాలజిస్ట్ డా.ఎస్. సుధ, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. నివలిక రాజమోని, పీడియాట్రీషన్లు డా. ఎం.సురేంద్రనాథ్, డా.కె.పవన్ కుమార్ మాట్లాడారు.. '9 నుంచి 16 ఏళ్లలోపు పిల్లలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వాలి. ఇది దేశంలోనే తయారు కావడంతో పాటు అందరికీ అందుబాటు వ్యయంలో లభిస్తోంది. ఈ వ్యాక్సిన్ తీసు కుంటే పురుషుల్లో పెనాల్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉండదు. దీనిపై అవగాహన పెంచడానికి ప్రయత్నం చేస్తామ'ని వివరించారు.

# నూతన సీడీపీఓలకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి సీతక్క



**తల్లిదండ్రుల సమక్షంలో సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు**

**నూతన సీడీపీఓల్లో ఉత్సాహం... తల్లిదండ్రుల్లో ఆనందం**

**నియామక కార్యక్రమంలో పండుగ వాతావరణం**

**ఇందిరా గాంధీ జయంతి రోజున వేయి నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభిస్తాం**

**అప్పటి లోపు వాటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు**

**సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క**

**హైదరాబాద్, జూలై 25:**తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖలో నూతనంగా ఎంపికైన 23 మంది సీడీపీవోలకు నియామక పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన సీడీపీవోలు సచివాలయంలో మంత్రి చేతుల మీదుగా శుక్రవారం నాడు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పండుగ వాతావరణం నెలకొంది. నూతన సీడీపీఓలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టినందుకు మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖకు సీడీపీఓలు వెన్నెముకలుగా పని చేస్తారని పేర్కొన్నారు."మీరు పొందిన ఈ ఉద్యోగం ఒక సామాజిక బాధ్యత. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మద్దతుగా నిలిచే సేవా విభాగంలోకి అడుగుపెడుతున్నారన్న విషయాన్ని మీరెప్పటికీ మరిచిపోవద్దు" అని మంత్రి తెలిపారు. "వేల మంది పోటీ పడిన ఈ పరీక్షలో మీరు మాత్రమే ఉద్యోగాలు పొందరు. ఈ విజయానికి మీరు చూపిన అంకితభావం ప్రధాన కారణం. మీరు నిర్వర్తించే విధుల్లో ఇదే అంకిత భావాన్ని కొనసాగించాలి" అని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు సేవలందించే అదృష్టం మీకు దక్కిందన్నారు.అంగన్వాడీల్లో పోషకాహార లోపం తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ తో పాటు పాలు, గుడ్లను నిరంతరం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

## సంపాదకీయం

# ప్రపంచ శాంతికి అమెరికా ముప్పు

అమెరికా, కొన్ని నాటో దేశాల అండదండలతో పాలస్తీనాలోని గాజాతో సహా అన్ని ముఖ్య ప్రాంతాలపైన గత ఇరవై నెలలుగా ఇజ్రాయిల్ అత్యంత ఘోరమైన మారణకాండను సాగిస్తోంది. హమాస్ తమ దేశంపై చేసిన దాడిని సాకుగా ఇజ్రాయిల్ చూపుతోంది. హమాస్ జరిపిన అమానుష దాడిని ఆనాడు ప్రపంచం మొత్తం ఖండించింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదానికి ప్రతీకగా మారిపోయాడు. ఆయన అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరి పట్ల స్వంత దేశంలోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఇప్పటికే సుమారు 59వేల మందికి పైగా పాలస్తీనా పౌరులు మరణిం చారు. వీరిలో వేలాదిమంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మా నాలను ఇజ్రాయిల్ ఏ మాత్రం లెక్క చేయకుండా పాలస్తీనాలోని నివాసిత ప్రాంతాలపైన బాంబులు కుమ్మరిస్తోంది. కానీ, ప్రపంచ ప్రజానీకం పాలస్తీనాకు పెద్దఎత్తున తమ సంఘీభావం తెలిపింది. ఎన్నో ప్రాంతాల్లో యూనివర్సిటీ విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ అణచివేతను గట్టిగా నిరసించారు. పశ్చిమాసియాలోని ఇటీవలి పరిణామాలు ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటి వెనుక అమెరికా పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లెబనాన్, సిరియా దేశాలపై విమాన దాడులతో ఇజ్రాయిల్ విరుచుకుపడింది. యెమెన్ దేశంలోని ఓడ రేవులు, విద్యుత్ ప్లాంట్ల పైన దాడులు చేసింది. అమెరికాతో అంటకాగుతూ ఇజ్రాయిల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్యం గురించి, మానవ హక్కుల గురించి నీతిసూత్రాలు వల్లించే అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న ఘోరమైన ఊచకోతను ఏ విధంగానూ కట్టడిచేయకపోగా, పాలస్తీనా అమాన వీయ దాడులకు అన్ని విధాలా సహాయపడుతోంది. ఇజ్రాయిల్ కు ఆర్థిక వనరులను సమకూరుస్తూ, యుద్ధ సామగ్రిని అమ్ము తోంది. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరిగిన యుద్ధ ప్రభావం అనేక దేశాలపై పడింది. ఒకపక్క అణుశక్తిని కలిగి ఉన్న అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు మరో ప్రక్క ఇరాన్ మాత్రం అణు బాంబులను తయారు చేయ డానికి వీల్లేదని నీతులు వల్లించడం పెద్ద విచిత్రంగా ఉంది. ఐక్యరాజ్య సమితిలో తనకున్న వీటో అధికారాన్ని సైతం అమెరికా ఇప్పటికే పలు దఫాలు దుర్వినియోగం చేసింది.ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా అనుసరిస్తున్న దుందుడుకు వైఖరే ముఖ్య కారణం. ప్రపంచ శాంతికి ప్రధమ శత్రువు, పెద్ద అవరోధం అమెరికానే. తమ దేశ రక్షణ రంగ వ్యాపారం కోసం, లాభాపేక్షతో వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు సఅష్టించి అమెరికా ఆయుధాలు అమ్ముకుంటోంది. రష్యా నుండి ఉత్పత్తులు కొనుగోలు చేస్తే 500 శాతం సుంకాలు విధిస్తామని, బ్రిక్స్ దేశాలపై పది శాతం అదనపు టారిఫ్ విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. జి7, షాంఘై, బ్రిక్స్, నాటో వం టివి ఎన్ని కూటములున్నా, అంతర్జాతీయ సదస్సులు అనేకం జరుగుతున్నా ఇజ్రాయిల్‌ను ఒంటరిపాలు చేయడంలో విఫలమ య్యాయి. ప్రపం చానికి ఎటువంటి చక్రవర్తి అవసరం లేదని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా నిర్మొహమా టంగా ప్రకటించడంఒక పెద్ద ఉపశమనంగా భావించాలి. అమెరికా ఆధిపత్యానికి ధీటుగా ప్రపంచం ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నదని ఆయన విస్పష్టంగా ప్రకటించాడు. గత దశాబ్ద కాలంగా మన దేశ ప్రభుత్వం అనుసరి స్తున్న విదేశాంగ విధానం అస్తవ్యస్తంగా మారింది. పాలస్తీనా విషయంలో ఈ వాస్తవం చాలా స్పష్టంగా బహిర్గతమైంది. భారత్ ఎల్లప్పుడూ శాంతి, సామరస్యం వైపు గట్టిగా నిలబడిన చరిత్రను కలిగి ఉంది. అమెరికా, ఇజ్రాయిల్ జోడీ అవలంబిస్తున్న ఆధిపత్య, అరాచక ధోరణులను ఎప్పటికప్పుడు అడ్డుకోవ డంలో మన దేశం వెనుకబడింది. ఇది ఉద్దేశ పూర్వకంగా తీసుకున్న వైఖరి గానే భావించాలి. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మానాల సందర్భాల్లో మన దేశం పాలస్తీనాకు అండగా నిలబడ లేదు. ఎన్నో దశాబ్దాలుగా మనం అనుసరించిన సాంప్రదా యక విదేశీ విధానాన్ని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పక్కన పడేసి, అమెరికా కనుసన్నల్లో నడవడం వల్ల మన దేశ గౌరవ, ప్రతిష్టకు భంగం వాటిల్లింది. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేసిన సైనిక దాడిని కూడ మన ప్రభుత్వం ఖండించలేదు. గతంలో ప్రధానమంత్రిగా వాజ పేయి నేతృత్వంలోనున్న ప్రభుత్వం కూడా పాలస్తీనా విష యంలో ఈ విధమైన దుస్సాహస వైఖరిని తీసుకో లేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రకారం పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి, ఆ దేశం ఏర్పాటుకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి. అందుకు భారత్ తగిన ప్రయత్నం చేయాలి. పాలస్తీనాను అన్నివిధాలా ఆదుకో వాలి. మానవతా సహాయం అందించాలి. వీటితో పాటు పశ్చి మాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేయాలి. అమెరికాకు వంత పాడే పద్ధతులను భారత్ ఇప్పటికైనా విడనాడాలి.

# కార్గిల్ విజయానికి 26ఏళ్లు

**-నేడు కార్గిల్ విజయ్ దివస్**

**-కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన అమరవీరులకు త్యాగం వెలకట్టలేనిది**

కార్గిల్ విజయ దినోత్సవాన్ని జూలై 26న దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. 1999, జూలై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారము. దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో దేశ ప్రధాని పాల్గొని అమర జవానులకు నివాళులు అర్పిస్తారు. కార్గిల్ యుద్ధం 1999లో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య జరిగింది. భారత్-పాకిస్థాన్‌ల మధ్య మే 8న కార్గిల్ యుద్ధం ప్రారంభమైంది. మనదేశంలోని లడఖ్, ఇతర సరిహద్దుల వద్ద ఉన్న వాస్తవాధీన రేఖను దాటి పాకిస్థాన్ సైన్యం మనదేశంలోకి ప్రవేశించింది. దీంతో భారత్ యుద్ధం చేసేందుకు సిద్ధమైంది. ఈ యుద్ధం సుమారు మూడు నెలలపాటు సాగింది. 1999, జులై 4న 11 గంటలపాటు సుదీర్ఘ యుద్ధం చేసిన అనంతరం భారత్ తిరిగి టైగర్‌హిల్స్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోగలిగింది..జులై 26న అప్పటి భారత ప్రధానమంత్రి భారత అటల్ బీహారీ వాజ్‌పాయి గారు ఆపరేషన్ విజయ్(కార్గిల్ యుద్ధం) విజయవంతమైందని ప్రకటించారు. పాకిస్థాన్ దళాలు మనదేశంలో ఆక్రమించిన ప్రాంతాల నుంచి వెనుదిరిగాయని సైన్యాధికారులు వెల్లడించారు.ఈ యుద్ధంలో సుమారు 520 మంది సైనికులు అమరులయ్యారు. ఈ యుద్ధంలో పాల్గొన్నవారిలో నలుగురు పరమవీర చక్ర, తొమ్మిదిమంది మహావీర్ చక్ర, 53మంది



వీర్ చక్ర మెడల్స్ అందుకున్నారు. కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు, కార్యక్రమాలు జరుగుతాయి. ప్రజలంతా వాటిలో పాల్గొని సైనికులకు వందనాలు అర్పిస్తారు

# వివాహేతర సంబంధాల్లో కంచి టాప్

**చెన్నై, జూలై 25:**దేశంలో వివాహేతర సంబంధాల గురించి.. డేటింగ్ ప్లాట్‌ఫామ్ 'యాష్లే మాడిసన్' ఒక సర్వే నిర్వహించింది. 2025 జూన్ నాటికి సేకరించిన వివరాలతో ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో చెప్పిన విషయాలు ఇప్పుడు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.ఏంటీ యాష్లే మాడిసన్?యాష్లే మాడిసన్ అనేది ఒక ప్రపంచవ్యాప్త డేటింగ్ ప్లాట్‌ఫామ్ యాప్. ఈ యాప్‌లో సైన్ అప్‌ల ఆధారంగా.. అది ఈ ఏడాది జూన్ వరకు ఒక నివేదికను తయారు చేసి.. తాజాగా విడుదల చేసింది. ఈ యాప్ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. దేశంలోని కొన్ని మెట్రో నగరాలు ఈ యాప్ వినియోగంలో వెనుకబడిపోతున్నప్పటికీ.. చిన్న నగరాలు, పట్టణాల్లో బాగా ఉపయోగిస్తున్నారని తెలుస్తోంది.తమిళనాడులోని కాంచీపురం (కంచి).. వివాహేతర సంబంధాల విషయంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం గమనార్హం. ఢిల్లీ, ముంబై లాంటి ప్రధాన నగరాలనూ పక్కనపెట్టి.. కాంచీపురం మొదటి స్థానంలో నిలవడం ఆశ్చర్యపరుస్తోంది. 2024లో వివాహేతర సంబంధాల్లో కాంచీపురం దేశవ్యాప్తంగా 17వ స్థానంలో ఉండగా.. ఇప్పుడు తొలి స్థానానికి చేరుకుంది. అయితే, కాంచీపురంలో ఆకస్మికంగా వివాహేతర సంబంధాలు పెరగడానికి గల కారణాలు ఏంటనేది దానిపై మాత్రం యాష్లే మాడిసన్ వివరణ ఇవ్వలేదు.ఇప్పటివరకు దేశంలోని ప్రధాన నగరాల్లో మాత్రమే ఈ వివాహేతర సంబంధాలు అధికంగా ఉండగా.. ఇప్పుడు టైర్-2, టైర్-3 లాంటి పట్టణాల్లో కూడా ఈ విశృంఖల ధోరణి పెరిగిపోవడం పట్ల సంప్రదాయవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**టాప్-20లో ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాలే అధికం**

ఇక ఈ యాష్లే మాడిసన్ రిపోర్ట్ ప్రకారం వివాహేతర సంబంధాల విషయంలో భారత్‌లోని టాప్-20 జిల్లాల లిస్ట్‌లో కాంచీపురం తర్వాత సెంట్రల్ ఢిల్లీ రెండో స్థానంలో నిలిచింది. ఇక ఈ టాప్-20లో 9 జిల్లాలు.. ఢిల్లీ, దాని ఎన్సీఆర్ ప్రాంతం (నేషనల్ క్యాపిటల్ రీజియన్) ఉండటం గమనార్హం. ఈ 9లో ఆరు జిల్లాలు ఢిల్లీలోనివే కావడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. సెంట్రల్ ఢిల్లీ, సౌత్ వెస్ట్ ఢిల్లీ, ఈస్ట్ ఢిల్లీ, సౌత్ ఢిల్లీ, వెస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీలతోపాటు.. ఎన్సీఆర్ ప్రాంతంలోని గురుగావ్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్ (నోయిడా) ఉన్నాయి.

టాప్-20లో ముంబై లేకపోవడానికి కారణం టాప్-20లో ముంబై లేకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2024లో ముంబై రెండో స్థానంలో ఉండగా.. ఈసారి టాప్-20 నుంచి వెళ్లిపోయింది. చిన్న నగరాల్లో ఈ యాప్ వినియోగించేవారి సంఖ్య పెరగడం.. కేవలం యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడమే కాకుండా.. దాన్ని ఎంతవరకు వినియోగిస్తున్నారు అనేదాన్ని ఉపయోగించుకుని ర్యాంకులు ఇవ్వడం కారణంగా ముంబై ఈ జాబితాలో లేదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జైపూర్, రాయగఢ్, కామరూప్, చండీగఢ్ వంటి టైర్-2, టైర్-3 నగరాలు ఈ



లిస్ట్‌లో ఉన్నాయి.వివాహేతర సంబంధాలపై ప్రస్తుతం విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఇలాంటివి పెరగడానికి చాలా కారణాలు ఉన్నాయి. వివిధ కేసుల్లో.. దేశంలోని సుప్రీంకోర్టు, చాలా హైకోర్టులు ఇచ్చిన తీర్పులు కూడా వివాహేతర సంబంధాలకు కారణం అవుతున్నట్లు అర్థం అవుతోంది. గత కొన్నేళ్లల్లో ఈ వివాహేతర సంబంధాలకు సంబంధించిన చట్టాలు కూడా చాలా మారాయి. అంతేకాకుండా స్త్రీ, పురుష సమానత్వం.. సమాజంలో స్వేచ్ఛగా జీవించాలని భార్యాభర్తలు భావించడం, చట్టంలో వచ్చిన మార్పులు సహా అనేక కారణాల వల్ల దేశంలో వివాహేతర సంబంధాలు పెరుగుతున్నాయని విశ్లేషకులు చెబుతున్న మాట.2018లో సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం దేశచరిత్రలోనే సంచలనంగా మారింది. ఓ కేసు విచారణ సందర్భంగా భారత శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ – ఐపీసీ)లోని సెక్షన్ 497ను కొట్టివేసింది. ఈ సెక్షన్ ప్రకారం.. గతంలో వివాహేతర సంబంధం చట్ట ప్రకారం నేరంగా పరిగణించేవారు. అయితే, ఈ చట్టం కాలం చెల్లిందని, ఇది అన్యాయమని పేర్కొన్న సుప్రీంకోర్టు.. దాన్ని రద్దు చేసింది. ముఖ్యంగా ఇది మహిళలను ఆస్తిగా పరిగణించింది. నాటి నుంచి, వివాహేతర సంబంధం ఇకపై నేరం కాదు, కానీ అది ఇప్పటికీ విడాకులకు ఒక కారణంగా ఉండవచ్చు.ఒక పురుషుడు.. మరొకరి భార్యతో, ఆమె భర్త అనుమతి లేకుండా.. లైంగిక సంబంధం పెట్టుకుంటే దాన్ని నేరంగా పరిగణించేవారు. ఈ నేరానికి గరిష్టంగా 5 ఏళ్ల జైలుశిక్ష లేదా జరిమానా.. లేదా రెండింటినీ విధించేవారు. ఈ నేరంలో మహిళ ప్రమేయం ఉన్నా.. ఆమెను నిర్దోషిగా విడుదల చేసేవారు. దీంతో ఈ సెక్షన్ పూర్తిగా పురుషుడిపైనే నేరాన్ని మోపింది. ఒక భర్త మరొకరి భార్యతో సంబంధం పెట్టుకుంటే నేరం.. కానీ పెళ్లైన వ్యక్తితో యువతి సంబంధం పెట్టుకుంటే నేరం కాదు. అలాగే.. ఒక భార్య తన భర్త అనుమతితో ఇంకొకరితో సంబంధం పెట్టుకుంటే నేరం కాదు.2018లో జోసెఫ్ షైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో జోసెఫ్ షైన్ అనే ప్రవాస కేరళీయుడు ఈ సెక్షన్ రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. నాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును విచారించి సెక్షన్‌ను తొలగిస్తూ.. ఏకగ్రీవ తీర్పును వెలువరించింది.వివాహేతర సంబంధం పెట్టుకోవడం నేరం కాకపోయినప్పటికీ.. హిందూ వివాహ చట్టం 1955.. ప్రత్యేక వివాహ చట్టం 1954.. భారత విడాకుల చట్టం 1869 (క్రైస్తవులకు) వంటి చట్టాల ప్రకారం.. విడాకులు తీసుకునేందుకు ఇది ఒక కారణంగా మాత్రం పరిగణించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ముస్లిం చట్టం ప్రకారం కూడా ఇది తలాఖ్ (విడాకులు) పొందేందుకు ఒక కారణంగా తీసుకుంటారు.వివాహేతర సంబంధాలు పెరగడానికి కారణాలు భార్యాభర్తల మధ్య అవగాహన, సత్సంబంధాలు లేకపోవడం. దంపతుల్లో ఒకరిపై మరొకరికి ప్రేమ, నమ్మకం, అవగాహన లేకపోవడం వల్ల ఇతరుల వైపు ఆకర్షితులవుతారు. ఇష్టం లేకుండా, కుటుంబ సభ్యుల ఒత్తిడితో బలవంతంగా పెళ్లిళ్లు చేసుకోవడం.భార్యాభర్తల మధ్య తగినంత సంభాషణ లేకపోవడం.ఒకరి కోసం ఒకరు సమయం ఇవ్వకపోవడం వల్ల ఎమోషల్ బంధంలేక దూరం పెరగడం. తమ భాగస్వామితో లైంగికంగా సంతృప్తి చెందకపోవడం వల్ల కూడా వివాహేతర సంబంధాలు పెరుగుతాయి.సోషల్ మీడియాలో పెరుగుతున్న కొత్త కొత్త పరిచయాలు కూడా ఇతరులతో లైంగిక సంబంధాలు పెట్టుకోవడానికి కారణం.పనిచేసే ప్రదేశాల్లో ఏర్పడిన పరిచయాలు కూడా వివాహేతర సంబంధాలను పెంచుతున్నాయి. వివాహేతర సంబంధాలు అడ్డుకోవడం ఎలా? భార్యాభర్తలు తమ వైవాహిక బంధాన్ని బలోపేతం చేసుకోవడం. ఎలాంటి పరిస్థితుల్లోనే భార్యాభర్తల సంబంధంలోని మూడో వ్యక్తిని తలదూర్చకుండా చూసుకోవాలి. భాగస్వాముల మధ్య నిజాయితీ, బహిరంగ సంభాషణ చాలా ముఖ్యం. ఆలోచనలు, భావాలు, అంచనాలు, భయాలు, కోరికలను పంచుకోవడం. దంపతుల మధ్య సమస్యలు తలెత్తినప్పుడు వాటిని వెంటనే చర్చించి పరిష్కరించుకోవడం.ఒకరికొకరు వీలైనంత ఎక్కువ సమయం కేటాయించుకోవడం.కలిసి భోజనం చేయడం, సినిమాలు చూడటం, సరదాగా మాట్లాడటం, ట్రిప్‌లకు వెళ్లడం వల్ల బంధం మరింత బలపడుతుంది.ఒకరికొకరు పరస్పరం గౌరవించుకోవడం. ఒకరిపై మరొకరు నమ్మకాన్ని నిలబెట్టుకోవడం చేయాలి.సోషల్ మీడియాను జాగ్రత్తగా, అవసరమైన మేరకే ఉపయోగించుకోవడం.ప్రస్తుత సమాజంలో వివాహేతర సంబంధాల కారణంగా చాలా మంది జీవితంలో పెళ్లైన కొన్నాళ్లకే విడాకులకు దారి తీస్తున్నాయి. ఇక వేరొకరితో సంబంధం కొనసాగిస్తూనే మరొకరిని పెళ్లి చేసుకొని, భాగస్వామిని హత్య చేయిస్తున్న ఘటనలు సమాజంలో అలజడి రేపుతున్నాయి. భార్య లేదా భర్త.. తమ భాగస్వామిని అడ్డు తొలగించుకుని ప్రేమించిన వారితో సుఖంగా జీవితాంతం ఉండొచ్చనే భ్రమలో చేస్తున్న నేరాలు.. వారిని ఏళ్లకేళ్లు జైలు జీవితం అనుభవించేలా చేస్తున్నాయి. ఇక ఈ పరిణామాలన్నింటితో.. పెళ్లి కాని యువత పెళ్లి పేరు చెబితేనే భయపడే పరిస్థితి నెలకొంది..!

# మెడికల్ లీవ్ లో పైలెట్లు

**ముంబై, జూలై 25:**అహ్మదాబాద్‌లో జరిగిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ దుర్ఘటన తర్వాత నాలుగు రోజుల్లో 100 మందికిపైగా ఏయిరిండియా పైలట్లు మెడికల్ లీవ్ తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటన చేసింది. కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహుల్ గురువారం లోక్‌సభలో ప్రసంగిస్తూ.. 274 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటనపై పైలట్ల మానసిక ఆరోగ్యాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. విమాన ప్రమాదం జరిగిన రోజే 51 మంది పైలట్లు, 61 మంది ఫ్లైట్ ఆఫీసర్లు లీవ్ పెట్టడం ప్రభుత్వం దృష్టిని ఆకర్షించింది.ఇటువంటి ఘటనల తర్వాత సిబ్బందిలో మానసిక ఒత్తిడిని గుర్తించి, దాన్ని సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని మంత్రి వ్యాఖ్యానించారు. 2023 ఫిబ్రవరిలోనే కేంద్రం అన్ని ఎయిర్‌లైన్స్‌కు పలు సూచనలు చేసింది. వైద్య పరీక్షల సమయంలో పైలట్ల మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయడం, పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పియర్ సపోర్ట్ గ్రూపులు ఏర్పాటు చేసి, పైలట్లు, ఏటీసీలకు మానసిక ఒత్తిడిని గుర్తించేందుకు, ఎదుర్కొనేందుకు సహాయం చేయాలని సూచించింది.కాగా, సిబ్బంది విశ్రాంతి, శిక్షణ, ఆపరేషన్ లోపాలపై డీజీసీఏ నుంచి నాలుగు షోకాజ్ నోటీసులు అందినట్టు ఎయిరిండియా ధ్రువీకరించింది. గతేడాది తమ సంస్థ అందజేసిన స్వచ్ఛంద నివేదిక ఆధారంగా ఈ నోటీసులు జారీ అయినట్టు తెలిపింది. ఎయిరిండియా



ప్రతినిధి స్పందిస్తూ: 'మా స్వచ్ఛంద నివేదికల ఆధారంగా వచ్చిన నోటీసులే... వాటికి తగిన విధంగా స్పందిస్తాం%ొ% సిబ్బంది, ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీలేదు' అన్నారు. కాగా, గత ఆరు నెలల్లోనే ఎయిరిండియాకు 13 భద్రతా ఉల్లంఘనల నోటీసులు రావడం గమనార్హం.రెండు రోజుల కిందట హాంకాంగ్ నుంచిడి ఢిల్లీకి వచ్చిన %ా%321 విమానంలో ల్యాండ్ అయిన కాసేపటికే మంటలు చెలరేగాయి. దీనికి ముందు రోజు కోచి-ముంబయి ఫ్లైట్ రన్‌వే అదుపుతప్పడంతో ఇంజిన్ కవర్ దెబ్బతింది. అలాగే, ఢిల్లీ-కోల్‌కతా విమానం చివరి నిమిషంలో టేకాఫ్ నిలిచిపోయింది. ఇలా వరుస ఘటనలు ఎయిరిండియా విమానాల్లో భద్రతపై ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక అందజేసింది. పైలట్లు ఇంధనం స్విచ్ఛ ఆఫ్ చేసినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డులో ఉందని విదేశీ మీడియా కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలను పైలట్ల సంఘం, విమానయాన నిపుణులు తీవ్రంగా ఖండిస్తున్నారు. బోయింగ్ విమానాలు నడుపుతున్న అన్ని దేశీయ విమానయాన సంస్థలకు ఇంధన స్విచ్‌లను పరీక్షించాలని డీజీసీఏ ఆదేశించింది.

# ఐఏఎస్ శ్రీలక్ష్మికి హైకోర్టులో ఎదురుదెబ్బ

హైదరాబాద్, జూలై 25:ఐఏఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో శుక్రవారం ఎదురుదెబ్బ తగిలింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో తనపై నమోదైనే కేసును కొట్టివేయాలంటూ ఆమె హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించాలని పిటిషన్‌లో శ్రీలక్ష్మి కోరారు. ఐఏఎస్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. సీబీఐ, ప్రతివాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుంది. తాజాగా ఆమె పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. మైనింగ్ కేసులో ఇదివరకే కోర్టు ఆమెను నిందితురాలిగా తేల్చింది. తెలంగాణ కోర్టు తీర్పు రావడంతో ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మీ పాత్రపై సీబీఐ విచారణ చేపట్టనుంది. ఓబులాపురం కేసు నుంచి ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి బయటపడ్డారని అంతా అనుకున్నారు. కానీ కేసులో శిక్షలు ఖరారైన మరుసటి రోజే సుప్రీంకోర్టు ఆమెకు షాకిచ్చింది. ఈ కేసు నుంచి శ్రీలక్ష్మిని హైకోర్టు గతంలోనే డిశ్చార్జ్ చేసింది. అయితే హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన సుప్రీంకోర్టు ఐఏఎస్ శ్రీలక్ష్మి పాత్రపై విచారణ చేయాలని ఆదేశించింది. త్వరలో విచారణ చేయాలని మే మొదటి వారంలోనే కోర్టు సీబీఐకి సూచించింది. కర్ణాటకకు చెందిన బిజినెస్ మ్యాన్ గాలి జనార్ధన్ రెడ్డికి సంబంధించిన ఓబులాపురం మైనింగ్ కేసులో అప్పటి ప్రభుత్వంలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా ఐఏఎస్ శ్రీలక్ష్మి ఉన్నారు. అవకతవకలకు పాల్పడి గాలి జనార్ధన్ రెడ్డికి అర్హత లేకపోయినా లీజులు కట్టబెట్టారని సీబీఐ



ఆరోపించింది. ఆమె పలు తప్పిదాలు చేసినట్లు సీబీఐ కేసులు నమోదు చేసి విచారణ జరిపింది. గాలి జనార్ధన్ రెడ్డికి సహాయం చేసినందుకు ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందినట్లుగా అభియోగాలు ఉన్నాయి. ఈ కేసుతో తనకు సంబంధం లేదని మొదట సీబీఐ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ వేయగా, కోర్టు కొట్టి వేసింది. తరువాత హైకోర్టులో పిటిషన్ వేశారు. 2022లో హైకోర్టు ఆమెను కేసు నుంచి డిశ్చార్డ్ చేస్తూ తీర్పిచ్చింది. తాము చూపించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకోకుడా హైకోర్టు శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జ్ చేశారని సుప్రీంకోర్టులో సీబీఐ పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా విచారణ చేయాలని సీబీఐకి సూచించింది. దాంతో శ్రీలక్ష్మికి మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. ఓబుళాపురం మైనింగ్ కేసులో నిందితుడు గాలి జనార్ధన్ రెడ్డికి సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. గాలి జనార్ధన్ రెడ్డితో పాటు శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్‌లతో పాటు ఓఎంసీ కంపెనీని సీబీఐ కోర్టు దోషులుగా తేల్చింది. ఇందులో ఏ1గా ఉన్న శ్రీనివాసరెడ్డి సహా నిందితులందరికీ 7 ఏళ్లు జైలుశిక్ష విధించారు. ఓఎంసీ కంపెనీకి లక్ష జరిమానా విధించారు. ఏపీ (అనంతపురం), కర్ణాటక సరిహద్దుల్లో పర్మిషన్ కు మించి ఐరన్ ఓర్ తవ్వేసి.. రాష్ట్ర సరిహద్దులు సైతం చెరిపేశారని కేసులున్నాయి. 2009లో సీబీఐ రంగంలోకి దిగింది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ బళ్లారి నుంచి గాలి జనార్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయగా.. కొన్నేళ్ల జైల్లో ఉన్న తరువాత బెయిల్ మీద వ్యాపారవేత్త విడుదలయ్యారు.

## భారీ వర్షాలు.. జనం బెంబేలు

హైదరాబాద్, జులై 25: బంగాళాఖాతాలో అల్పపీడనం ఏర్పడడంతో.. హైదరాబాద్‌తోపాటు నగర శివారు ప్రాంతాల్లో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో దాదపు జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వర్షాల కారణంగా ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక వర్షం.. కొంత సేపు ముసురులా.. మరికొంత సేపు భారీగా కురవడంతో పలు కాలనీలు నీట మునిగాయి. అలాగే రహదారులపైకి సైతం భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో నగర పాలక సంస్థ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రేటర్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆ నీరు సక్రమంగా వెళ్లే డ్రైనేజ్ మార్గం లేక పోవడంతో.. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక హైటెక్ సిటీ, ఎంజే మార్కెట్, మాదాపూర్, ఉప్పల్, కుషాయిగూడ, ముషీరాబాద్, అమీర్‌పేట్, చాదర్‌ఘాట్, మలక్‌పేట, దిల్‌షుఖ్‌నగర్, కొత్తపేట్, ఎల్బీ నగర్, హయత్ నగర్, సరూర్ నగరం, కోఠి, అబిడ్స్, బేగంబజార్, పాతబస్తీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కడి ఎక్కడ నిలిచిపోయింది.



**విద్యుత్ సరఫరాలో అంతరాయం..**

ఇక భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వివిధ ప్రాంతాల్లో కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. ఫ్యూజ్ ఆఫ్ కాల్‌కు ఫోన్ చేసినా.. స్పందన కరువైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్నభారీ వర్షాల కారణంగా.. జంట నగరాల శివారు ప్రాంతంలోని జలాశయాలకు నీటి మట్టం భారీగా పెరిగింది. మరో వైపు హుస్సేన్ సాగర్ నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుంది. దీంతో దిగువనున్న ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇంకోవైపు.. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, పోలీసులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## విద్యతోనే సోషల్ డెవలప్‌మెంట్

**ఇంగ్లీషు ఇప్పుడు చాలా అవసరం: రాహుల్ గాంధీ**



న్యూఢిల్లీ:ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే రాహుల్ గాంధీ సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ పాత్ర అద్భుతం అన్నారు ఆయన.సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది. తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్.కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు రాహుల్ గాంధీ.

# రేవంత్ క్లియర్ కట్ పిక్చర్...

హైదరాబాద్, జూలై 25:మిగతా పార్టీల సంగతి ఎలా ఉన్నా.. కాంగ్రెస్ పార్టీలో పొలిటికల్ ఈక్వేషన్స్ చాలా సులభంగా మారిపోతుంటాయి. అప్పటిదాకా పార్టీ జెండా మోసిన వాళ్లు.. పార్టీ గద్దె కట్టినవాళ్లు.. కేసులు ఎదుర్కొన్న వాళ్ళు పక్కకు వెళ్లిపోతారు. మధ్యలో వచ్చినవాళ్లు.. లాబీయింగ్ చేసినవాళ్లు.. పార్టీ పెద్దల అవసరాలు తీర్చిన వాళ్ళు ఒక్కసారిగా మందు వరుసలోకి వస్తారు. ఇదేదో మేము చేస్తున్న ఆరోపణ కాదు. ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని.. ఆ పార్టీలో పని చేస్తున్న సీనియర్ నాయకులు అంటున్న మాట. సరే ఇప్పుడు రాజకీయాలు అనేవి పూర్తిగా డబ్బుమయం అయిపోయాయి. పార్టీ పెద్దల అవసరాలు తీర్చిన వాళ్లకే పీఠాలు దక్కుతున్నాయి. కాంగ్రెస్ మాత్రమే కాదు, అన్ని పార్టీలలో పరిస్థితి దాదాపు ఇలానే ఉంది. ఇక ప్రాంతీయ పార్టీలో అయితే ఆ లెక్కలు వేరే విధంగా ఉంటాయితెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. రేవంత్ ముఖ్యమంత్రి అ కొనసాగుతున్నారు. అధిష్టానం పెట్టిన అనేక శల్య పరీక్షలు దాటుకుని ఆయన ఇక్కడదాకా వచ్చారు. ఇప్పుడిప్పుడే పరిపాలన మీద తన పట్టును నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో కొన్ని వైఫల్యాలు ఉండవచ్చు.. కొన్ని సానుకూలతలు ఉండవచ్చు. కాకపోతే మీడియా కావాల్సింది వైఫల్యాలు మాత్రమే. ఎందుకంటే మీడియా అనేది పాజిటివిటీకి దూరంగా ఉంటుంది.మీడియా లక్షణం కూడా అదే.. ఇక ప్రస్తుతం



రేవంత్ ఢిల్లీలో ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఢిల్లీ వెళ్లడం ఇది 49వ సారి. ఆయన ఒక ముఖ్యమంత్రి కాబట్టి.. కేంద్రంతో సంప్రదింపులు ఉంటాయి కాబట్టి వెళ్తున్నారు. అందులో తప్పు పట్టడానికి లేదు. తప్పు అని చెప్పడానికి లేదు. ఆయనేం గులాబీ దళపతి కాదు కదా.. పైగా తను డెమొక్రటిక్ అని చెబుతున్నాడు కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రికి అది తప్పదు.ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి రేవంత్ కాంగ్రెస్ పెద్దలను కలుస్తున్నప్పటికీ.. ఎందుకో రాహుల్ ఈ మధ్య రేవంత్ మీద అలక పూనినట్టు కనిపిస్తున్నాడు. ఎలాగూ గులాబీ పార్టీ మీడియా.. ఆ పార్టీ నాయకులు ఈ వ్యవహారాన్ని నెగిటివ్ గానే చూస్తారు. అవకాశం దొరికింది కాబట్టి ఇంకా పెట్రోల్ పోస్తారు. ఆ మంటల్లో రాజకీయాలను చేస్తుంటారు. పైగా అధికారం పోయిన తర్వాత గులాబీ పార్టీ అత్యంత ప్రజాస్వామిక లక్షణాలను పుణికి పుచ్చుకుంటున్నది. అందువల్లే తెలంగాణ ముఖ్యమంత్రి తీరు నియంతలాగా ఉందని చెబుతోంది.. పాపం అధికారంలో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితి ఎలా పరిపాలించిందో తెలంగాణ ప్రజలకు తెలియదా. అందు గురించే కదా పార్లమెంట్ ఎన్నికల్లో 0 ఫలితాలు ఇచ్చింది. అయినా కూడా భారత రాష్ట్ర సమితి గొప్పలు చెప్పుకుంటుంది. త మీద తెలంగాణ మొత్తాన్ని బాగు చేసినట్టు డాంబికాలు పలుకుతోంది. ఇక హస్తినలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రికి చాలా కాలం తర్వాత రాహుల్ మోక్షం కల్పించారు. ఒక సీట్లో తను కూర్చుని.. మరో సీట్లో మల్లికార్జున కార్గే.. ఇంకో సీట్లో రేవంత్.. ఎదురుగా ఉన్న సీట్లో భట్టి కూర్చున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాలపై చర్చించారు.. కులగణన.. ఇతర అంశాలపై మాట్లాడారు.. ఇంకా అంతర్గత విషయాలు ఏం చర్చించారో తెలియదు. ఏ అంశాలు చర్చకు వచ్చాయెూ తెలియదు. మొత్తానికి ఈ ఫోటో ద్వారా రేవంత్ తన మీద వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పారు. తన మీద ఉన్న ఒత్తిడిని ఒక్కసారిగా తగ్గించుకున్నారు. తద్వారా రాహుల్ తనకు దూరం కాదని.. తానేమి రాహుల్ ను కాదని పోవడం లేదని రేవంత్ నిరూపించారు. రాహుల్ కూడా రేవంత్ తో సరదాగా మాట్లాడారని ఢిల్లీ వర్గాలు అంటున్నాయి.

## భారత్ 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలి

**సీడీఎస్ అనిల్ చౌహాన్**




న్యూఢిల్లీ: పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి లక్ష్యంగా భారత్ చేపట్టిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతోందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ ) జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. రెండో వైపు నుంచి ఎలాంటి దుందుడుకు చర్యలు ఎదురైనా సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు బలగాలు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఢిల్లీలో శుక్రవారంనాడు జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, యుద్ధంలో రన్నర్-అప్ అంటూ ఉండరని తాను గతంలో కూడా చెప్పానని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, ఇందుకు తగ్గట్టుగా బలగాలు పూర్తి సన్నద్ధతతో ఉండాలని అన్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ యుగంలో మనం ఉన్నామని, యుద్ధాల గతి మారిపోయిందని సీడీఎస్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఆయుధాలు, టెక్నాలజీ పరిజ్ఞానం గురించి మిలటరీ పూర్తిగా అప్‌డేట్ కావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్‌ఫేర్, టాక్టికల్, ఆపరేషనల్ అండ్ స్ట్రాటజిక్ అనే మూడు స్థాయిల్లోనూ వారియర్లు మాస్టర్లు కావాలన్నారు. ఆయుధాలు, శాస్త్ర (నాలెడ్జ్) రెండిటిపైనా మిలటరీకి అవగాహనకు అవసరమని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడంతో ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. పాక్‌లోకి చొచ్చుకెళ్లి తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఇందుకు బదులుగా మే 8,9,10 తేదీల్లో భారత మిలటరీ స్థావరాలపై డ్రోన్లు, క్షిపణలుపై దాడులకు పాక్ తెగబడింది. వీటిని భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణకు మే 10న పాక్ ప్రతిపాదన చేయడంతో భారత్ అంగీకరించింది.

## రేవంత్ అరాచకాల నుంచి తెలంగాణను రక్షించేది కేసీఆర్ ఒక్కరే: కేటీఆర్

బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో ముందు చూపుతో అంబేద్కర్ గారు పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారమైందని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేటలో నిర్వహించిన ఆత్మగౌరవ గర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26% శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని



ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు.

**ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో**

ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు.

## లోక్‌సభలో 28న 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ..



**ప్రధాని మోదీ పాల్గొనే ఛాన్స్..!**

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి ఘటనలపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించేందుకు అంగీకరించింది. ఈ రెండు అంశాలపై చర్చించాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. దాంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలుగుతున్నది. వరుసగా పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతూ వచ్చాయి. శుక్రవారం సైతం ప్రతిపక్షాల ఆందోళన నేపథ్యంలో ఉభయ సభలు సోమవారానికి వాయిదాపడ్డాయి. ఆపరేషన్ సిందూర్ అంశంపై సోమవారం (జులై 28ణ) చర్చ జరుగనున్నది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై చర్చను ప్రారంభిస్తారు. ఈ చర్చలో హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో పాటు బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్, నిషికాంత్ దూబే పాల్గొంటారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం చర్చలో పాల్గొనే అవకాశం ఉన్నది.

# వరంగల్ లో పంద్రాగస్టు

**వరంగల్, జూలై 25:**తెలంగాణ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. వరంగల్‌లో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించనున్నారు. ఈ మేరకు క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఆమోదం తెలిపారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా పాఠశాల ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది. .తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. వరంగల్‌ని తెలంగాణకు రెండో రాజధానిగా మార్చాలని భావిస్తోన్న రేవంత్ సర్కార్.. ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తుంది. దీనిలో భాగంగా వరంగల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే జిల్లాలో మామునూరు ఎయిర్‌పోర్ట్, అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ వంటి పథకాల కోసం రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓరుగల్లుకు ప్రత్యేక బహుమానం ఇచ్చేందుకు సర్కార్ రెడీ అవుతోంది. పంద్రాగస్టు సందర్భంగా ఓరుగల్లుకి ప్రభుత్వం ప్రత్యేక గిఫ్ట్ ఇవ్వనుంది. అది ఏంటంటే.. ఈ ఏడాది ఆగస్టు 15న వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించనున్నారు. ఈమేరకు తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్‌రంజన్.. వరంగల్‌లో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి ఆమోదం తెలిపారు. ఓరుగల్లులో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి తాత్కాలిక బిల్డింగ్‌ను కేటాయించడమే కాక.. అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ.. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు జయేశ్‌రంజన్‌కు విన్నవించారు. వారి ప్రతిపాదనకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు బుధవారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలోని ఆఫీస్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కడియం, నాయిని రాజేందర్‌లు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై జయేశ్‌రంజన్‌తో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం



స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇందుకోసం రేవంత్ సర్కార్.. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఎన్‌హెచ్-163ని ఆనుకుని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చేందుకు హామీ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేల విన్నపంపై స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ ఆగస్టు 15న స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.రేవంత్ ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈక్రమంలోనే జిల్లాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం ఆమోదం తెలిపారు. దీంతో పాటు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కూడా పచ్చజెండా ఊపారు. క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల దగ్గర 50 ఎకరాలు అనువుగా ఉంటుందని ఎమ్మెల్యేలు.. సీఎం రేవంత్‌కు వివరించారు.అలానే జిల్లా నుంచి.. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులున్నారని ఎమ్మెల్యేలు సీఎంకు తెలిపారు. ప్రస్తుతం హనుమకొండలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉందని.. అయితే ఇక్కడ అనేక మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారని వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడంతో.. రేవంత్ అందుకు ఆమోదం తెలిపారు.

# 430 కోట్లతో సిటీలో ఐకానిక్ బ్రిడ్జి

**హైదరాబాద్, జూలై 25:**తెలంగాణంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలు కల్పించి.. దాన్ని విశ్వనగరంగా నిలిపేందుకు ప్రణాళికలు రచిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందుకోసం వేల కోట్లరూపాయల ఖర్చుతో అనేక ప్రాజెక్టులు ప్రారంభించింది. ఈ క్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసకుంది. భాగ్యనగరంలో మరో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుమారు 430 కోట్ల రూపాయల ఖర్చుతో దీన్ని నిర్మించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భాగ్యనగరంలోని చారిత్రక మీరాలం చెరువుపై.. రూ.430 కోట్లతో.. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. మూసీ నది అభివృద్ధి సంస్థ(ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర పురపాలకశాఖ గురువారం అనుమతి మంజూరు చేసింది. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎంఆర్‌డీసీఎల్ ఎండీ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. అలానే బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, టెండరు ప్రక్రియను ఆలస్యం చేయకుండా.. వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఐకానిక్ బ్రిడ్జి నమూనాను.. ముందుగా ఐఐటీ హైదరాబాద్, జేఎన్‌టీయూ, వరంగల్ నిట్ వంటి ప్రముఖ సంస్థలు పరిశీలించి.. నిపుణుల ఆమోదం పొందాక.. నిర్మాణ పనులు ప్రారంభించాలని పురపాలకశాఖ తెలిపింది..ప్రభుత్వం మీరాలం చెరువుపై నిర్మించ తలపెట్టబోయే ఐకానిక్ బ్రిడ్జి పొడవు 2.5 కి.మీ ఉండనుంగా.. వెడల్పు 16.5 మీటర్లు ఉండనుంది. ఈ బ్రిడ్జిని.. చెరువుకు పశ్చిమాన ఉన్న చింతల్‌మెట్, తూర్పున శాస్త్రిపురం నుంచి సాగిపోయే బెంగళూరు నేషనల్ హైవేను కలిపేలా నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల చింతల్‌మెట్,శాస్త్రిపురం, అత్తాపూర్, కిషన్‌బాగ్, బహదూర్‌పుర ప్రాంతాల్లోని వాహనదారులకు.. అలానే చింతల్‌మెట్ నుంచి బెంగళూరు ఎన్‌హెచ్ ద్వారా ఎయిర్ పోర్ట్‌కి వెళ్లే వారికి ప్రయోజనం కలగనుంది. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.నిజాం కాలంలో ఈ చెరువును నిర్మించారు. భాగ్యనగర వాసుల దాహం తీర్చేందుకు మూడో నిజాం ఈ చెరువును నిర్మించారు. చెరువు నిర్మాణం పనులు జులై, 1804లో ప్రారంభం అయ్యి రెండేళ్ల వ్యవధిలో అనగా 1806లో పూర్తయ్యాయి. నిజాం సంస్థానంలో దివాన్‌గా పని చేసిన మీర్ ఆలం బహదూర్



పేరును ఈ చెరువుకు పెట్టారు. ఈ చెరువు కట్ట నిర్మాణం అర్ధ చంద్రాకారంలో ఉండి జనాలను విపరీతంగా ఆకట్టుకుంటుంది. చెరువు మధ్యలో మూడు దీవులుంటాయి. చెరువు నిర్మించినప్పుడు దీని విస్తీర్ణం 600 ఎకరాలు కాగా.. ప్రస్తుతం అది 450ఎకరాలకు పరిమితమైంది. ఈ చెరువు దిగువన జంతు ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. ఈ రెండింటిని ఐకానిక్ బ్రిడ్జితో అనుసంధానం చేసి.. పర్యాటకులను ఆకట్టుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# పాపం..మధుయాష్కీ...

**నిజామాబాద్, జూలై 25:**కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ కు ఇక ఈ మూడేళ్ల కాలంలో ఎటువంటి పదవులు దక్కే అవకాశాలు లేవు. ఆయన మొన్నటి ఎన్నికల్లో ఎల్బీనగర్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన నేపథ్యంలోఆయనకు అన్ని దారులు మూసుకుపోయాయి. కాంగ్రెస్ హైకమాండ్ కూడా గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన వారికి ఎలాంటి పదవులు ఇవ్వరాదని నిర్ణయించడంతో పదవులకు మధు యాష్కి గౌడ్ పదవులకు దూరంగా ఉండాల్సి వస్తుంది. ఆయన పెద్దగా యాక్టివ్ గా పార్టీలో లేకపోవడానికి కూడా కారణమదే. రాహుల్ గాంధీ టీంలో చురుకైన మెంబర్ గా ఒకనాడు వెలుగు వెలిగిన మధుయాష్కి గౌడ్ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పదవులు లేకుండా ఉండిపోవాల్సి వచ్చింది. నిజానికి ఇది మధుయాష్కీ గౌడ్ చేసుకున్న స్వయం కృతాపరాధమే. ఆయన నిజామాబాద్ జిల్లాను వదిలి రావడమే చేసిన అతి పెద్ద తప్పు. అక్కడి నుంచి ఎల్.బి.నగర్ కు రావడంతో అక్కడి ప్రజలు ఆదరించలేదు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులుగా పోటీ చేయకపోవడం వరకూ కరెక్టే అయినా ఆ జిల్లాలో ఏదో ఒక అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి ఉంటే కొంత అనుకూల ఫలితం వచ్చేదని అంటున్నారు. కానీ కాంగ్రెస్ హైకమాండ్ కోరిన వెంటనే నిజామాబాద్ ను వదిలి ఎల్.బి.నగర్ కు రావడం, హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ కు పెద్దగా ఓటు బ్యాంకు లేకపోవడంతో ఓటమి తప్పలేదు. దీంతో మరో ఐదేళ్ల పాటు పదవి కోసం వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.మధుయాష్కి గౌడ్ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొంటూనే కాంగ్రెస్ అధిష్ఠానాన్ని తెలంగాణ ఏర్పాటు కోసం ఒప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేశారు. 2009 నుంచి 2014 వరకు ఆయన ఇంచుమించు రాష్ట్ర మీడియాలో వార్తల్లో నిలిచిన వ్యక్తి. అయితే, 2014 ఎన్నికలతో ఆయన రాజకీయ



ప్రయాణం మారింది. తెలంగాణ కోసం పోరాడిన ఇమేజ్ ఉన్న మధు యాష్కి ఆ ఎన్నికల్లోనూ గెలిచి కచ్చితంగా హ్యాట్రిక్ కొడతారని అంతా భావించినా, సీన్ రివర్స్ అయ్యింది. టీఆర్ఎస్ తరపున స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవితనే పోటీ చేయడంతో మధు యాష్కికి ఓటమి తప్పలేదు. సుమారు లక్షా యాభై వేల ఓట్ల తేడాతో కవిత చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. దీంతో ఆయన అప్పటి నుంచి జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో సైలెంట్ గా మారిపోయారు. నియోజకవర్గానికి కూడా ఎప్పుడో అన్నట్లుగా తప్పితే పర్యటించింది లేదు. సాధారణ కుటుంబం నుంచి వచ్చినా ఢిల్లీ యూనివర్సిటీలో లా చదవడం, అమెరికాలో లా ఫర్మ్ నిర్వహించిన ఆయన టాలెంట్ ను కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించింది. కానీ మధుయాష్కి గౌడ్ ఓడిన తర్వాత జిల్లాను పట్టించుకోకుండా విదేశాలకు, ఢిల్లీకే పరిమితం కావడంతో ఆయన రాజకీయ జీవితంలో ఎదుగు బొదుగూ లేకుండా పోయింది. తనతో పాటు పార్లమెంటు సభ్యులుగా ఉన్న వారు నేడు రాష్ట్ర మంత్రులుగా ఉంటే మధు యాష్కి గౌడ్ మాత్రం సాధారణ కాంగ్రెస్ నేతగానే మిగిలిపోవాల్సి వచ్చింది. అది ఆయన చేసుకున్నదే. అందుకే రాజకీయాల్లోనూ చేసుకున్నవారికి చేసుకున్నంత అనే సామెత వర్తిస్తుంది.

# గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షం

## ఓపెన్ కాస్ట్ 2, 3 ఉపరితల గనుల్లో నిలిచిపోయని బొగ్గు ఉత్పత్తి

**జయశంకర్ భూపాలపల్లి:**జిల్లాలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ 2,3 లలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది మూడు రోజుల్లో గాను మూడు లక్షత క్యూబిక్ మీటర్ల మట్టి, 24 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడగా సింగరేణి సంస్థకు మూడు కోట్ల మేర ఆస్తి నష్టం కలిగినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వాగులు ఉప్పొంగి పొర్లుతున్నాయి. పలు ప్రాంతాలలో రోడ్లపై ఇండ్లలోకి వరద నీరు చేరింది.

## శ్రావణం హిందువులకు అత్యంత పవిత్రమైన మాసం

**-అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి**

**-అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా శ్రావణమాస ఆరంభోత్సవ వేడుకలు**



**కరీంనగర్:**శ్రావణమాసం అనగానే పండుగ వాతావరణం వ్యాపిస్తుందని,ఈ మాసం అత్యంత పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రావణమాస ఆరంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి శ్రావణ మహోత్సవ్ కార్యక్రమానికి వి.నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రారంభానికి ముందు ఆయన ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని,ఈ మాసంలో అనేక రకాలైన పూజలు నిర్వహిస్తారని ముఖ్యంగా మహిళలు సౌభాగ్యం కోసం అనేక వ్రతాలు ఆచరిస్తారని తెలిపారు. తెలుగు సంవత్సరంలోని ఐదో మాసంగా పరిగణించబడుతున్నటువంటి శ్రావణమాసంలో విశిష్టంగా నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి మరియు శ్రీకృష్ణాష్టమి వేడుకలను చాలా శోభయమానంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని వారు చెప్పారు. అదేవిధంగా మహిళలు ప్రతి శుక్రవారం రోజున గౌరీ మాత వ్రతాన్ని ఆచరించడం వలన కుటుంబానికి అష్టైశ్వర్య కలుగుతాయని ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అభిప్రాయపడ్డారు.శ్రావణమాసం ప్రతి ఇంటికి పండుగ వాతావరణం తెస్తుందని, ఈ మాసాన్ని ఉపవాసాలతో పలు పూజ కార్యక్రమాలతో కొనసాగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేయడమే కాకుండా ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి:**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు భూపాలపల్లి నియోజకవర్గం లో పర్యటన సందర్భంగా శుక్రవారం ఏర్పాట్లను మాజీ ఎంమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పరిశీలించారు.జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్కొడారి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, అనంతరం మొగుళ్ళపల్లి లక్ష్మి సాయి గార్డెన్స్ నందు మండల ముఖ్య నాయకులతో కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు మరియు కార్యకర్తల సమీకరణ పై సమీక్షా నిర్వహించారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఈనెల27,28 న క్రీడా పోటీలు



**బేతంచర్ల:**బేతంచర్ల పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలోఈనెల 27,28,వ తేదీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ కమిటీ గౌరీ హుస్సేన్ రెడ్డి,మారుతి శర్మ,గుండా గోపాల్ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినులకు చదువుతోపాటు సాంప్రదాయంతోపాటు విద్యార్థి విద్యార్థినులు దృఢంగా ఉండడం కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రీడా పోటీల్లో విద్యార్థి విద్యార్థినులు దాదాపు 400 నుండి 500 వరకు విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొంటున్నారని తెలిపారు.ఈ క్రీడాలు సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల,శేషారెడ్డి ఉన్నత పాఠశాలల నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దిలేటిస్వామి,సురేష్,లక్ష్మీ నారాయణ,కందగడ్డల మాణిక్యం శెట్టి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమునిపాదం దగ్గర పర్యాటకుల సందడి

**మహబూబాబాద్:**ప్రకృతి ఒడిలో పరవళ్ళు తొక్కుతున్న భీముని జలపాతం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతా నాగారం గ్రామపంచాయతీ కొమ్మలవంచ గ్రామ అటవీ ప్రాంతాలలో భీముని పాదం పై నుండి జలపాతాలు నీరు కక్కుతూ హొయ లొలుకుతున్నాయి. సీతానగరం గ్రామ పంచాయతీ నుండి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కమనీయ అందాలను చూడడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో నుండి కాకుండా ఖమ్మం, జిల్లాలలోని సుదీర్ఘ ప్రాంతాల నుండి అనేకమంది సందర్శకులు కుటుంబ సమేతంగా వచ్చి ఇక్కడ అందాలను చూసి ఆస్వాదిస్తున్నారు. గూడూరు అటవీ శాఖ పరిధిలో ఉన్న ఈ భీముని జలపాతాల అందాలను ఎన్నిసార్లు చూసిన తనవి తీరదు. ఇక్కడికి వచ్చే పర్యటకులు జాలువారే జలపాతాల కింద స్నానాలు చేస్తూ, ఎంత పెద్ద వారైనా చిన్న పిల్లల కేరింతలు కొడుతూ ఆ నీటిలో జలకలాడుతుంటారు. సుమారు 20 అడుగుల ఎత్తు నుండి పోస్తున్న ఈ జలపాతాన్ని చూస్తే ప్రతి ఒక్కరి మనసు మైమరచిపోవాల్సిందే.

**భీముని పాదం జలపాతం ప్రత్యేకత**

పూర్వం ఈ పరిసర ప్రాంతాలను పరిపాలించే ఒక యాదవ రాజుకు ఇద్దరు భార్యలు ఉండేవారు. ఇద్దరు భార్యలలో మొదటి భార్య బిడ్డను చిన్న భార్య చంపాలని నిర్ణయించుకొని ఇక్కడే ఉన్న అడవిలో ఒక కట్టెల మేడాన్ని నిర్మించి, ఆ కట్టెల మేడలో తల్లి బిడ్డను ఉంచి, ఆ చిన్న భార్య ఆ కట్టెల మేడకు నిప్పు అంటించడంతో ఆ మంటల్లో పడి అరుస్తున్న తల్లి బిడ్డల అరుపులు విన్న, ఇదే అటవీలో వనవాసం చేస్తున్న పాండవులలో ఒకడైన భీముడు ఆ ప్రాంతానికి చేరుకొని ఆ సమయంలో అక్కడ ప్రవహిస్తున్న నీటిలో ఒక అడుగు వేసి ఆ నీటితో ఆ మంటల్లో ఉన్న తల్లి బిడ్డను రక్షించడంతో ఆనాడు వేసిన భీముని పాదమే ఈరోజు భీముని జలపాతంగా మారిపోయింది.

## నాలాలలో పారిశ్రామిక వ్యర్థాలు

**కుత్బుల్లాపూర్:**జీడిమెట్ల ఇండస్ట్రీయల్ లో పిసిబి అధికారుల పర్యవేక్షణ లోపం సా?నిక జనవాసాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది..చిన్న వర్షం పడితే చాలు నాలలో కెమికల్ వ్యర్థ రసాయనాలను వదిలి చేతులు దులుపుకుంటున్నారు ఇక్కడి కెమికల్ మాఫియా. ఇండస్ట్రీలో ప్రోడక్ట్ తయారీ అనంతరం మిగిలే వ్యర్థాలను జేఈటియల్,రాంకీ వేస్ట్ మేనేజ్ మెంట్ కి పంపితే లక్షల్లో ఖర్చు అవుతుందని నాలల్లో గుట్టుచప్పుడు కాకుండా కెమికల్ మాఫియా తో డంప్ చేయించి చేతులు దులుపుకుంటున్నారు ఇక్కడి కెమికల్,ఫార్మా కంపెనీల యాజమాన్యాలు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ లో ఎప్పటికప్పుడు నిఘా పెట్టి,కంపెనీల్లో తనీఖీలు చేపట్టాల్సిన పిసిబి అధికారులు కెమికల్ కంపెనీ యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రతినెల జేఈటియల్ కు పంపాల్సిన వ్యర్థరసాయనాల ట్యాంకర్ లీస్ట్ లను తప్పుదారి పట్టిస్తూన్నారని స్థానికుల ఆరోపణ రాత్రి వేళల్లో కెమికల్ నాలల వద్ద పిసిబి సిబ్బంది నిఘా కొరవడటంతోనే ఈ ఘటనలు తీవ్రంగా జరుగుతున్నాయని ఇప్పటికైనా గస్తీ పెంచి ప్రజల ప్రాణాలకు అధికారులే భరోసా కల్పించాలని నిరసన వ్యక్తం

## వాగులో డీసీఎం బోల్తా

**షాద్ నగర్:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం తంగేళ్లపల్లి వాగులో పత్తి లోడుతో వెళ్తున్న డీసీఎం బోల్తా పడింది. పత్తిలోడుతో కాటన్ మిల్లు కు వెళుతున్న డీసీఎం వ్యాను తంగేళ్లపల్లి గ్రామ శివారులోని వాగు వద్ద వేసిన మట్టిరోడ్డు ఇరుకుగా ఉండటంతో అదుపుతప్పి వాగులో డీసీఎం బోల్తా పడింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగు నిండుగా ప్రవహిస్తుంది. గత కొన్ని ఏళ్లుగా వాగుపై వంతెన నిర్మాణాన్ని చేపట్టమని గ్రామస్తులు అధికారులను రాజకీయ నాయకులను ఎంతగా వేడుకొన్న ఇప్పటివరకు వాగుపై వంతెన నిర్మాణాన్ని చేపట్టకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెచ్చులూడిని అంగన్వాడీ రూఫ్



**మెదక్:**కౌడిపల్లి మండలం కూకట్లపల్లి అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు ప్రమాదం తప్పింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బిల్డింగ్ పై కప్పు ఊడిపడింది. దాంతో చిన్నారులు పరుగులు తీసారు. చిన్నారులు లేని చోట పెచ్చులు పడటంతో ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో అంగన్ వాడి కేంద్రంలో 12 మంది చిన్నారులు వున్నారు.

## మూసి ప్రాజెక్టు రెండు గేట్ల ద్వారా నీరు విడుదల

**నల్గొండ:**కేతేపల్లి మండలం, మూసి ప్రాజెక్ట్ నుంచి రెండు గేట్ల ద్వారా నీటిని అధికారులు విడుదల చేసారు. గెట్ నెంబర్ 3, 8 క్రషర్ గేట్లను ఒక ఫీట్ మేరకు ఎత్తి.. 1293 క్యూసెక్కుల నీటి విడుదల చేసారు. గేట్లు తెరుస్తున్న తరుణంలో విద్యుత్ అంతరాయం కలిగింది. దాంతో అధిక్ఆరులు జనరేటర్ సహాయంతో గేట్లను లిఫ్ట్ చేసారు. మొదట.. 2, 8 వ గేటును లిఫ్ట్ చేయాలని పూజలు జరిపారు. సాంకేతిక లోపంతో 3, 8వ గేటును లిఫ్ట్ చేసి నీటిని విడుదల చేసారు

## సినిమా



# దేశం కోసం ఇద్దరు వీరుల 'వార్ 2'




బాలీవుడ్, టాలీవుడ్ కలయికకు శ్రీకారం చుడుతూ జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో తెరకెక్కిన వార్ 2 ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. గతంలో వచ్చిన టీజర్ ఆశించిన స్థాయిలో అంచనాలు పెంచలేకపోయిన నేపథ్యంలో ఇప్పుడు అందరి కళ్ళు ట్రైలర్ మీద ఉన్నాయి. బిజినెస్, ఓపెనింగ్స్ లో దీనిది కీలక పాత్ర కావడంతో ఎలా ఉంటుందోననే ఎగ్జైట్ మెంట్ ఫ్యాన్స్ లో విపరీతంగా ఉంది. హిందీ సినిమా అయినప్పటికీ తెలుగు వెర్షన్ ని భారీ ఎత్తున రిలీజ్ చేసేందుకు ప్లాన్ జరగడానికి ఒకే కారణం తారక్. మరి ఇంత హైప్ మోస్తూ కూలితో తలపడుతున్న వార్ 2 హైలైట్స్ ఎలా ఉన్నాయి. దేశంలో కోసం తన ఉనికిని సైతం వదులుకునేందుకు సిద్ధ పడే సిన్సియర్ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్). ఎలాంటి లక్ష్యమైనా సరే ఆయుధంగా మారేందుకు సిద్ధపడే మరో పవర్ ఫుల్ ఏజెంట్ విక్రమ్ (జూనియర్ ఎన్టీఆర్). ఈ ఇద్దరి టార్గెట్లు వేరుగా ఉంటాయి. శత్రువుల వల్ల ప్రమాదకర వలయాలు ఏర్పడతాయి. ప్రాణాలు పణంగా పెట్టే యుద్ధంలో భాగమవుతారు. వేర్వేరుగా ప్రయాణం చేస్తూ వచ్చిన కబీర్, విక్రమ్ చేతులు కలిపే సమయం వస్తుంది. అయితే పరిస్థితులు వాళ్ళను కొట్టుకునేలా కూడా చేస్తాయి. అసలు వార్ 2 ఎందుకు వచ్చింది, ఈ జంట ఎలాంటి విధ్వంసాలు చేసిందనేది తెరమీద చూడాలి. రెండు నిమిషాల నలభై సెకండ్ల వీడియోలో ఎక్కువ యాక్షన్ విజువల్స్ కే ప్రాధాన్యం ఇచ్చారు. బ్లాస్టులు, ఛేజులు, విమానాల మీద స్టంటులు, రన్నింగ్ ట్రైన్ మీద సాహసాలు ఇలా చాలానే పొందుపరిచారు. వార్, పఠాన్, ఏక్ దా టైగర్ పంథానే ఫాలో అయినప్పటికీ హృతిక్, తారక్ ఫేస్ ఆఫ్ అంచనాలు పెంచేలా ఉంది.

# 'కింగ్డమ్' రేట్లకు రెక్కలు వచ్చేశాయ్



ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వచ్చాక టికెట్ రేట్ల పెంపు మామూలు విషయమైపోయింది. తాజాగా కింగ్డమ్ కు అనుమతులు ఇస్తూ జిఓ వచ్చేసింది. మామూలుగా రిలీజ్ కు రెండు మూడు రోజుల ముందు జరిగే ఈ తతంగం ఈసారి వారం ముందే పూర్తి కావడం గమనార్హం. ఏపీలో ఉన్న మల్టీప్లెక్సులు ఒక్కో టికెట్ మీద 75 రూపాయలు, సింగల్ స్క్రీన్లు 50 రూపాయలు అదనంగా పది రోజుల పాటు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది విజయ్ దేవరకొండ మార్కెట్ కోణంలో చూసుకుంటే పెద్ద మొత్తమే. కాకపోతే ఈసారి బడ్జెట్ డిమాండ్ కు తగ్గట్టు సితార ఎంటర్ టైన్మెంట్స్ పెంపుని కోరుకుంది. తెలంగాణలో కింగ్డమ్ కు ఎలాంటి హైక్స్ అడగకపోవచ్చని ఇన్ సైడ్ టాక్. ఎందుకంటే అక్కడ అనుమతించిన గరిష్ట ధర మల్టీప్లెక్సులకు 295, సింగల్ స్క్రీన్లకు 175 రూపాయలు ఎలాంటి పర్మిషన్లు అవసరం లేకుండా పెట్టేసుకోవచ్చు. అంతకన్నా ఎక్కువ కావాలంటే గవర్నమెంట్ కు అప్లికేషన్ పెట్టుకోవాలి. బహుశా కింగ్డమ్ కు ఆ అవసరం రాకపోవచ్చు. ఏపీలో అలాంటి పద్ధతి లేదు కాబట్టి ప్రతిసారి జిఓలు తప్పవు. దీంట్లో మార్పు తేవాలనే ఉద్దేశంతోనే పవన్ కళ్యాణ్ సూచన మేరకు ఒక కమిటీ వేసిన ప్రభుత్వం, త్వరలో రిపోర్ట్ ని బట్టి సర్వలు తీసుకునే అవకాశాలు ఉన్నట్టు రాజకీయ వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా జూలై 31 విడుదల కాబోతున్న కింగ్డమ్ కు గ్రౌండ్ రెడీ అవుతోంది. హరిహర వీరమల్లు టాక్, ఫైనల్ స్టేటస్ ఎలా ఉండబోతోందనేది ఒక క్లారిటీ వచ్చేసిన నేపథ్యంలో విజయ్ దేవరకొండ టీమ్ ప్రమోషన్లను పెంచబోతోంది. ముఖ్యంగా జూలై 26 వచ్చే ట్రైలర్ ఓపెనింగ్స్ మీద చాలా ప్రభావం చూపించనుంది. ఇప్పటిదాకా జానర్, సబ్జెక్టు గురించి ఎక్కువ రివీల్ చేయకుండా జాగ్రత్త పడ్డ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈసారి కథలో మెయిన్ పాయింట్ ఏంటో చెప్పబోతున్నారు. యాక్షన్ హీరోగా హై ఇంటెన్స్ పాత్రను చేస్తున్న రౌడీ బాయ్ కు ఇది హిట్టవ్వడం చాలా కీలకం. ఇంకో ఏడు రోజుల్లో సస్పెన్స్ తీరనుంది.

# పార్ట్ 2 ఉంటుంది.. కానీ



మొన్న విడుదలైన హరిహర వీరమల్లు పార్ట్ 1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ ప్రారంభ వసూళ్లు అదిరిపోయాయి. బాక్సాఫీస్ ఎదురు చూస్తున్న గ్రాండ్ ఓపెనింగ్స్ ని ప్రీమియర్ల నుంచే మొదలుపెట్టిన పవన్ కళ్యాణ్ నిన్న సక్సెస్ మీట్ కు స్వయంగా వచ్చి తన ఆనందాన్ని పంచుకున్నారు. రివ్యూలు, సోషల్ మీడియా రియాక్షన్లు, పబ్లిక్ టాక్ మిశ్రమంగా ఉన్నప్పటికీ టీమ్ మాత్రం బ్లాక్ బస్టరనే ధీమా వ్యక్తం చేస్తోంది. సెకండాఫ్ లో వచ్చిన విఎఫ్ఎక్స్ కంప్లైంట్స్ ని సరిచేసి రీ ప్లేస్ చేస్తున్నారని, ఒక పదిహేను నిమిషాల దాకా ట్రిమ్మింగ్ ఉండొచ్చనే టాక్ నిన్నటి నుంచే తిరుగుతోంది. ఈ రోజు షోలలో మార్పులు ఉంటాయేమో చూడాలి. హరిహర వీరమల్లు పార్ట్ 2కి బ్యాటిల్ ఫీల్డ్ అని నామకరణం చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడొచ్చిన ఫీడ్ బ్యాక్ తీసుకుని పార్ట్ 2కి జాగ్రత్త పడతామని పవన్ కళ్యాణ్ చెప్పారు. అందరూ రెండో భాగం ఎప్పుడని అడుగుతున్నారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పుకొచ్చారు. అయితే సీక్వెల్ తెరకెక్కడం కొన్ని సమీకరణాల మీద ఆధారపడి ఉంటుంది. మొదటిది ముందు పార్ట్ 1 పూర్తిగా బ్రేక్ ఈవెన్ దాటేసి రికవర్ కావాలి. నష్టాలు లేకుండా గట్టెక్కాలి. ముఖ్యంగా నిర్మాత ఏఎం రత్నంకు కావాల్సినంత బడ్జెట్ పెట్టేంత భరోసా మార్కెట్ నుంచి దక్కాలి. అన్నింటికన్నా ఎక్కువగా పవన్ కళ్యాణ్ డేట్లు కావాల్సిన సమయంలో దొరకాలి. కానీ ప్రాక్టికల్ గా అంత ఈజీ కాదు కానీ అలాని అసాధ్యమూ కాదు. కాకపోతే బాహుబలి, పుష్ప, కెజిఎఫ్ రేంజ్ లో రెండో భాగం ఎప్పుడెప్పుడు వస్తుందా అనే రేంజ్ లో ఎగ్జైట్ మెంట్ కలిగించడంలో వీరమల్లు తడబడ్డాడు. ఆడియన్స్ లో ఈ ఫీలింగ్ తగ్గించగలిగితే ఆటోమేటిక్ గా రెండో భాగానికి డిమాండ్ ఏర్పడుతుంది. అసలే కామెంట్స్ ఎదురుకున్న అంశాల్లో క్లైమాక్స్ కూడా ఉంది. అక్కడి నుంచే పార్ట్ 2 కంటిన్యూ చేయాలి. ఈసారి స్క్రిప్ట్, విజువల్ ఎఫెక్ట్స్, క్యారెక్టరైజేషన్స్ మీద బలంగా వర్క్ చేయాలి. టైం లెక్క చేయకూడదు. ఇవన్నీ దాటుకుని పవన్ సహకారం అందుకుంటే కనక వీరమల్లు బ్యాటిల్ ఫీల్డ్ సాధ్యమే.

# తల్లి అవాలనుంది.! కానీ..



అందరిలానే తనకు కూడా అమ్మ కావాలని ఉన్నట్టు సక్సెస్‌ఫుల్ హీరోయిన్, మరాఠీ భామ మృణాల్ ఠాకూర్ చెప్పున్నారు. ఆడవాళ్లకు మాతృత్వం అనేది ఎంతో గర్వం. ఆడదానిగా పుట్టాక అమ్మ అని పిలిపించుకోవాలని ఎవరికైనా ఉంటుంది. దానికి ఎంతటి సెలబ్రిటీలైనా మినహాయింపు కాదు. అందరిలానే తనకు కూడా అమ్మ కావాలని ఉన్నట్టు సక్సెస్‌ఫుల్ హీరోయిన్, మరాఠీ భామ మృణాల్ ఠాకూర్ చెప్పున్నారు. అయితే అమ్మడి కామెంట్స్ విని అంతా షాకవుతున్నారు. టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ హీరోయిన్లలో మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. మృణాల్ ముందు బాలీవుడ్ లో పరిచయమైనా అక్కడ తనకు రావాల్సిన గుర్తింపు రాలేదు. అయితే ఏ ముహూర్తాన సీతారామం సినిమా చేశారో కానీ అప్పట్నుంచి మృణాల్ కెరీర్ టర్న్ అయిపోయింది. సీతారామంతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు మృణాల్. హృతిక్ రోషన్.. వార్-2 ట్రైలర్ చూశారా? ఆ సినిమా తర్వాత అమ్మడికి అవకాశాలు క్యూ కట్టాయి. కానీ మృణాల్ మాత్రం చాలా సెలెక్టివ్ గా సినిమాలను ఎంపిక చేసుకుంటూ కెరీర్ లో ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో షానియల్ డియో దర్శకత్వంలో అడివి శేష్ హీరోగా డెకాయిట్ అనే సినిమా చేస్తున్న మృణాల్ మరో వైపు బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం మృణాల్ నటించిన సన్నాఫ్ సర్దార్2 రిలీజ్ కు ముస్తాబవుతుంది. ఆ చిత్ర ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న మృణాల్ పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకూ్కడా త్వరగా పెళ్లి చేసుకుని, పిల్లలను కనాలని ఉందని చెప్పిన మృణాల్, ఫ్యూచర్ లో భర్త, పిల్లలతో కలిసి ఉన్న లైఫ్ గురించి నిరంతరం కలలు కంటుంటానని అన్నారు. కానీ ప్రస్తుతానికి మాత్రం తన ఫోకస్ మొత్తం కెరీర్ పైనే ఉందని, ఇంకా ఇండస్ట్రీలో చాలా చేయాలనుకుంటున్నట్టు మృణాల్ తెలిపారు.

# ఎల్‌సీయూ.. ఎలా మొదలైందంటే



ఇండియన్ సినిమాల్లో క్రాస్ ఓవర్లు, మల్టీవర్స్‌లకు ఊపు తెచ్చిన దర్శకుడిగా లోకేష్ కనకరాజ్ పేరే చెప్పాలి. ఒక సినిమాలోని పాత్రలను మరో చిత్రంలోకి తీసుకొచ్చి క్రాస్ ఓవర్ సీన్స్ చేయడం ద్వారా ప్రేక్షకులకు గూస్ బంప్స్ ఇచ్చింది అతనే. అతను కమల్ హాసన్‌తో రూపొందించిన 'విక్రమ్'లో 'ఖైదీ' సినిమా క్యారెక్టర్లు కనిపించడం.. కథ పరంగా రెండు చిత్రాలకూ కనెక్షన్ పెట్టడంతో ప్రేక్షకులకు అది థ్రిల్‌గా అనిపించింది. అప్పట్నుంచే ఎల్‌సీయూ (లోకేష్ సినిమాటిక్ యూనివర్స్) అనే మాట పాపులర్ అయి.. అదొక ట్రెండుగా మారిపోయింది. ఐతే అసలీ ఆలోచన ఎలా వచ్చింది.. ఎల్‌సీయూకు ఎలా పునాది పడింది అన్నది ఆసక్తికరం. తన కొత్త చిత్రం 'కూలీ' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అతనీ విషయం వెల్లడించాడు. "మాస్టర్ సినిమా తర్వాత కమల్ హాసన్ గారు, నేను కలిసి ఒక సినిమా చేయాలనుకున్నాం. ఆయనే 'విక్రమ్' సినిమాకు ఐడియా ఇచ్చారు. స్క్రిప్టు రెడీ చేయడానికి నాకు ఆరు నెలల సమయం ఇవ్వమని అడిగాను. అప్పటికి నాకు ఆఫీస్ కూడా లేదు. కమల్ గారి రాజ్ కమల్ ఇంటర్నేషనల్ బిల్డింగ్‌లోనే ఒక గది నాకిచ్చారు. అక్కడే నా అసిస్టెంట్ డైరెక్టర్లతో కలిసి కథా చర్చలు మొదలు పెట్టాను. నాకు 'ఖైదీ' సినిమాలో నరేన్ చేసిన తరహాలోనే ఒక పాత్ర ఇందులో పెట్టాలనిపించింది. దాని గురించి ఆలోచిస్తూ.. ఆ పాత్రనే ఇందులో ఎందుకు పెట్టకూడదు అనుకున్నాను. ఆ విషయం నా ఏడీలకు చెబితే.. బాగుండదన్నారు. నేను మరింత ఆలోచిస్తే.. అసలు ఆ కథకు, ఈ కథకు లింక్ పెట్టి కొన్ని క్యారెక్టర్లను ఇందులోకి తీసుకొస్తే తప్పేంటి అనిపించింది. రెండు కథల్లోని సారాంశం 'సే నో టు డ్రగ్స్'యే కదా అనుకున్నా.

# అంతకుమించి వినోదం..



చిరంజీవి, నయనతార జంటగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అర్చన సమర్పిస్తున్నారు.

'తాజాగా కేరళలో మూడవ షెడ్యూల్ పూర్తి చేశాం. ఈ షెడ్యూల్‌లో బ్యూటీఫుల్ సాంగ్‌తో పాటు కీలకమైన టాకీ పోర్షన్స్‌ని చిత్రీకరణ చేశాం. సాంగ్, సీన్స్ చాలా అద్భుతంగా వచ్చాయి' అని చిత్ర యూనిట్ తెలిపింది. మూడవ షెడ్యూల్ పూర్తి చేసుకున్న సందర్భంగా చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి ప్రైవేట్ జెట్ ముందు నిలబడి చిరునవ్వుతో కనిపించిన ఫోటోని మేకర్స్ షేర్ చేశారు. ఇటీవల రిలీజ్ చేసిన ప్రోమోలో చిరంజీవి వింటేజ్, స్టైలిష్ లుక్‌లో అలరించారు. దర్శకుడు అనిల్ రావిపూడి స్టైల్‌కి తగ్గట్టుగా చిత్రీకరణ జెట్ స్పీడుగా, ప్లాన్డ్‌గా జరుగుతోంది. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. 'ఈ సినిమాలో చిరంజీవి, నయనతార పాత్రలు మిమ్మల్ని కచ్చితంగా సర్‌ప్రైజ్ చేస్తాయి. ఈ పాత్రల్ని దర్శకుడు అనిల్ రావిపూడి డిజైన్ చేసిన తీరుని ప్రశంసిస్తారు. అలాగే ఆయన చాలా ప్లాన్డ్‌గా చిత్రీకరణ చేస్తున్నారు. ఆయన సినిమాల్లో ఉండే వినోదానికి మించి ఈ సినిమాలో ఉండేలా స్క్రిప్ట్‌ని రూపొందించారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులతోపాటు చిరు అభిమానులకు ఫుల్ ట్రీట్ ఇచ్చేలా ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు.



# క్రీడలు



## రాహుల్ ద్రావిడ్ కొడుకును పట్టించుకోని ఫ్రాంచైజీలు..!



మహారాజా ట్రోఫీ టీ20 టోర్నమెంట్‌లో సమిత్ ద్రావిడ్ అమ్ముడుపోలేదు. గత సీజన్‌లోని పేలవమైన ప్రదర్శన కారణంగా ఏ జట్టు కూడా అతన్ని కొనుగోలు చేయలేదు. 7 మ్యాచ్‌లలో 82 పరుగులు మాత్రమే చేసిన సమిత్ ద్రావిడ్ కు ఇది పెద్ద ఎదురుదెబ్బ. టీమిండియా మాజీ కెప్టెన్, మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు బిగ్ షాక్ తగిలింది. డొమెస్టిక్ క్రికెట్‌లో రాణిస్తున్న ద్రావిడ్ కుమారుడు సమిత్ ద్రావిడ్ పాపం అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. కర్ణాటకలో జరిగే మహారాజా ట్రోఫీ టీ20 టోర్నమెంట్ మూడో సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. మొదటి భాగంలో భాగంగా 6 జట్లకు వేలం ప్రక్రియ ఇప్పుడు పూర్తయింది. ఈ వేలంలో కనిపించిన లెజెండ్ రాహుల్ ద్రవిడ్ కుమారుడు సమిత్ ద్రవిడ్ అమ్ముడుపోలేదు. అంటే ఏ ఫ్రాంచైజీ కూడా అతన్ని కొనుగోలు చేయలేదు. గత సీజన్‌లో మైసూర్ వారియర్స్ తరఫున ఆడిన సమిత్ ద్రవిడ్‌ను వేలం వేయడానికి ఏ ఫ్రాంచైజీ ముందుకు రాలేదు. దీనికి ప్రధాన కారణం గత సీజన్‌లో అతని పేలవమైన ప్రదర్శన. 2024లో మైసూర్ వారియర్స్ తరఫున 7 మ్యాచ్‌లు ఆడిన సమిత్ కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. మైసూర్ వారియర్స్ తరఫున 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన సమిత్ ద్రవిడ్ బెంగళూరు బ్లాస్టర్స్‌పై కేవలం 5 పరుగులు మాత్రమే చేయగలిగాడు. గుల్బర్గా మిస్టిక్స్‌పై 12 పరుగులు, హుబ్బళ్లి టైగర్స్‌పై 2, మంగళూరు డ్రాగన్స్‌పై 16, శివమొగ్గ లయన్స్‌పై 7, బెంగళూరు బ్లాస్టర్స్‌పై 7 పరుగులు మాత్రమే చేయగలిగాడు. గుల్బర్గా మిస్టిక్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో సమిత్ అత్యధిక స్కోరు 24 బంతుల్లో 33 పరుగులు. 7 మ్యాచ్‌ల్లో బ్యాటింగ్ చేసిన ఈ యువ బ్యాట్స్‌మన్ 11.71 సగటుతో 84 పరుగులు మాత్రమే చేశాడు. ఈ పేలవమైన బ్యాటింగ్ కారణంగా సమిత్ ద్రావిడ్‌ను సెమీ-ఫైనల్స్, ఫైనల్స్‌లో మైసూర్ వారియర్స్ జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోలేదు. అయితే ఈ సంవత్సరం మహారాజా ట్రోఫీ టీ20 టోర్నమెంట్‌లో మరో అవకాశం కోసం ఎదురు చూస్తున్న 19 ఏళ్ల సమిత్ ద్రావిడ్‌ను కొనుగోలు చేయడానికి ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. అందువల్ల రాహుల్ ద్రావిడ్ కుమారుడు ఈ సంవత్సరం మహారాజా ట్రోఫీ టీ20 లీగ్‌లో కనిపించడు.

## అగ్రస్థానంలోనే విరాట్ కోహ్లీ..!



ఈ అద్భుతమైన రికార్డుతో విరాట్ కోహ్లీ, అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు. అతని రిటైర్‌మెంట్ తర్వాత కూడా క్రికెట్ ప్రపంచంలో అతని ప్రభావం ఏ మాత్రం తగ్గలేదని ఈ తాజా ఐసీసీ రికార్డు స్పష్టం చేస్తోంది. భారత క్రికెట్ దిగ్గజం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయిని చేరుకున్నాడు. టెస్టులు, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయినప్పటికీ, ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్) ర్యాంకింగ్స్‌లో మెగా రికార్డును నెలకొల్పిన ప్రపంచంలోనే తొలి ఆటగాడిగా నిలిచాడు. మూడు ఫార్మాట్లలోనూ (టెస్టులు, వన్డేలు, టీ20లు) 900ం రేటింగ్ పాయింట్లు సాధించిన ఏకైక ఆటగాడిగా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. బుధవారం (జులై 16, 2025) ఐసీసీ తన టీ20ఐ రేటింగ్స్‌ను అప్‌డేట్ చేసింది. ఈ అప్‌డేట్‌లో విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ టీ20ఐ రేటింగ్ 897 నుంచి 909 పాయింట్లకు పెరిగింది. దీంతో అతను టెస్టుల్లో (937), వన్డేల్లో (911), ఇప్పుడు టీ20ల్లో (909) కూడా 900ం రేటింగ్ పాయింట్లు సాధించిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు. ఇది అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో మునుపెన్నడూ లేని రికార్డు. విరాట్ కోహ్లీ సాధించిన రేటింగ్ పాయింట్లు: టెస్టులు: 937 పాయింట్లు (భారత బ్యాట్స్‌మెన్‌లలో అత్యధికం, ఆల్‌టైమ్ 11వ అత్యధికం) - 2018లో ఇంగ్లండ్ పర్యటనలో సాధించాడు. వన్డేలు: 911 పాయింట్లు - 2018లో ఇంగ్లండ్ పర్యటనలో సాధించాడు. టీ20లు: 909 పాయింట్లు (కొత్తగా అప్‌డేట్ చేసినవి). 2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు, ఆపై ఇటీవల టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ, కేవలం వన్డే క్రికెట్‌కు మాత్రమే అందుబాటులో ఉన్నాడు. అయితే, టెస్టులు, టీ20ల నుంచి రిటైర్ అయినప్పటికీ, అతని ఆటతీరు, నిలకడ ఇప్పటికీ ప్రపంచ స్థాయిలోనే ఉన్నాయని ఈ ఐసీసీ రికార్డు నిరూపిస్తుంది. ఇది కేవలం పరుగుల సంఖ్య మాత్రమే కాదు, అన్ని ఫార్మాట్లలో అతని టెక్నికల్ పవర్‌కు, ఒత్తిడిని తట్టుకుని ఆడగల సామర్థ్యానికి, అద్భుతమైన నిలకడకు నిదర్శనం. టీ20ల్లో డేవిడ్ మలన్ (919), సూర్యకుమార్ యాదవ్ (912) తర్వాత ఆల్‌టైమ్ అత్యధిక టీ20ఐ రేటింగ్ పాయింట్లలో కోహ్లీ మూడో స్థానంలో నిలిచాడు. టెస్టులు, వన్డేలు, టీ20లలో ఏకకాలంలో నంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచిన అరుదైన ఘనత కూడా కోహ్లీకి ఉంది.

## సీఐడీ కస్టడీకి హెచ్‌సీఏ నిందితులు..



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆర్థిక కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. హెచ్‌సీఏ కేసులో ఐదుగురు నిందితులను ఇవాళ కస్టడీకి తీసుకోనుంది సీఐడీ. నిందితులను ఆరు రోజులపాటు కస్టడీకి అనుమతించడంతో చర్లపల్లి జైలు నుంచి అదుపులోకి తీసుకోనున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆర్థిక కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. హెచ్‌సీఏ కేసులో ఐదుగురు నిందితులను ఇవాళ కస్టడీకి తీసుకోనుంది సీఐడీ. నిందితులను ఆరు రోజులపాటు కస్టడీకి అనుమతించడంతో చర్లపల్లి జైలు నుంచి అదుపులోకి తీసుకోనున్నారు. హెచ్‌సీఏ క్లబ్స్‌లో అవకతవకలు, గత హెచ్‌సీఏ ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామాలపై ప్రధానంగా ప్రశ్నించనుంది సీఐడీ. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, హెచ్‌సీఏ సీఈవో సునీల్, హెచ్‌సీఏ ట్రెజరర్ శ్రీనివాసరావు, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్‌యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత యాదవ్‌ను విచారించనుంది సీఐడీ. ఈ ఐదుగురు నిందితుల బెయిల్ పిటిషన్లను కొట్టివేసిన మల్కాజ్‌గిరి కోర్టు.. ఇవాళ్టి నుంచి ఆరు రోజులపాటు కస్టడీకి అనుమతించింది. హెచ్‌సీఏ స్కామ్‌లో అరెస్టు చేసిన నలుగురు నిందితులతో సహా అధ్యక్షుడు జగన్మోహన్ రావుకు, సీఐడీ అధికారులు కస్టడీ కోరింది. దీనితో మల్కాజ్‌గిరి కోర్టు ఆరు రోజుల కస్టడీకి అనుమతినిచ్చింది. ఇప్పటికే చర్లపల్లి జైలులో ఉన్న నిందితులను జూలై 21 వరకు సీఐడీ కస్టడీలో ఉంచేందుకు అనుమతిచ్చిన కోర్టు, దర్యాప్తు వేగవంతం కావాలని సూచించింది. నిందితులను గురువారం ఉదయం చర్లపల్లి జైలు నుంచి సీఐడీ అధికారులు కస్టడీకి తీసుకోనున్నారు. హెచ్‌సీఏ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై విచారణ మరింత లోతుగా జరగనుంది. కోర్టు అనుమతితో సీఐడీ అధికారులు ఆర్థిక రికార్డులు, సాక్ష్యాలు సేకరించనున్నారు. ఇప్పటికే నకిలీ పత్రాలతో జగన్మోహన్ రావు శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేసినట్టు సీఐడీ విచారణలో తేలింది. నకిలీ పత్రాలతో ఏర్పాటు చేసిన క్లబ్ ద్వారానే ఎజాలో అధ్యక్షుడిగా పోటీ చేసినట్టు గుర్తించారు. గౌలిపుర క్రికెట్ క్లబ్ టీఎస్ అధ్యక్షుడు సీ. కృష్ణ యాదవ్ సంతకాన్ని జగన్ మోహన్ రావు ఫోర్జరీ చేసినట్టు సీఐడీ గుర్తించింది. దేశానికి అత్యుత్తమ క్రికెటర్లను అందించిన సంఘం హెచ్‌సీఏ ఇప్పుడు అవినీతికి కేరాఫ్‌గా మారింది. అక్కడ జరుగుతున్న ఆటంతా అవినీతి ఇన్నింగ్సే. సొమ్మును తెగతినడంలో ఆరితేరిపోయారు.

## బుమ్రాను గాయపరిచేందుకే స్టోక్స్, ఆర్చర్ అలా చేశారు



క్రికెట్‌లో ప్రత్యర్థి ఆటగాడిని గాయపరచాలనే ఉద్దేశ్యంతో బౌలింగ్ చేయడం అరుదుగా జరిగే విషయమే అయినా, తీవ్రమైన పోటీలో ఇలాంటి వ్యూహాలు అప్పుడప్పుడు కనిపిస్తాయి. అయితే, ఇంగ్లండ్ బౌలర్లు నిజంగానే బుమ్రాను గాయపరచాలని చూశారా అనేది చర్చనీయాంశమే. భారత క్రికెట్ చరిత్రలో 2002 లార్డ్స్ ఫైనల్ విజయం ఒక చిరస్మరణీయ ఘట్టం. నాట్‌వెస్ట్ సిరీస్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై భారత్ సాధించిన విజయంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ క్రికెటర్, ప్రస్తుతం కామెంటేటర్‌గా కొనసాగుతున్న మహ్మద్ కైఫ్, సంచలన ఆరోపణలు చేశాడు. ఇటీవల ముగిసిన భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, పేసర్ జోఫ్రా ఆర్చర్‌లు భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఉద్దేశపూర్వకంగా గాయపరచడానికి ప్రణాళిక వేసుకున్నారని ఆయన పేర్కొన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఇంగ్లాండ్ బౌలర్లు అతనికి వరుసగా బౌన్సర్లు సంధించారు. దీనిపై మహ్మద్ కైఫ్ మాట్లాడుతూ, "స్టోక్స్, ఆర్చర్ బుమ్రాకు బౌన్సర్లు వేయడానికి ప్లాన్ చేసుకున్నారు. అతను ఔట్ కాకపోతే, వేలికి లేదా భుజానికి తగిలి గాయపర్చాలని చూశారు. తమ బ్యాట్స్‌మెన్‌లకు కష్టంగా అనిపించే ప్రధాన బౌలర్‌ను గాయపరచాలని బౌలర్ల మనసులో ఉంటుంది. ఇది ప్లాన్, ఆ తర్వాత అదే పనిచేసింది" అని తన యూట్యూబ్ ఛానెల్‌లో వ్యాఖ్యానించాడు. బుమ్రా ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో 54 బంతులు ఎదుర్కొని 5 పరుగులు మాత్రమే చేశాడు. అయితే, రవీంద్ర జడేజాతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. బుమ్రా ఎదుర్కొన్న బంతుల్లో ఎక్కువ భాగం షార్ట్ పిచ్ లేదా బౌన్సర్‌లే కావడం గమనార్హం. ఇంగ్లండ్ బౌలర్లు కేవలం బుమ్రాను ఔట్ చేయడమే కాకుండా, అతని వేలికి లేదా భుజానికి గాయం చేయాలనే ఉద్దేశంతో ఉన్నారని కైఫ్ ఆరోపించాడు. చివరికి, స్టోక్స్ వేసిన బౌన్సర్ల వలనే బుమ్రా ఔట్ అయ్యాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. మొహమ్మద్ కైఫ్ భారత క్రికెట్‌లో ఒకప్పుడు కీలక ఆటగాడు. ముఖ్యంగా, 2002 లార్డ్స్ ఫైనల్‌లో యువరాజ్ సింగ్‌తో కలిసి అతను సాధించిన భాగస్వామ్యం భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. అలాంటి అనుభవం ఉన్న కైఫ్ ఇలాంటి ఆరోపణలు చేయడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇది కేవలం ఒక ఆరోపణగా కాకుండా, మ్యాచ్‌లో చోటుచేసుకున్న సంఘటనలను బట్టి చూస్తే, కొంతమందికి ఇది నిజంగానే ఒక ప్రణాళిక అనిపించవచ్చు. క్రికెట్‌లో ప్రత్యర్థి ఆటగాడిని గాయపరచాలనే ఉద్దేశ్యంతో బౌలింగ్ చేయడం అరుదుగా జరిగే విషయమే అయినా, తీవ్రమైన పోటీలో ఇలాంటి వ్యూహాలు అప్పుడప్పుడు కనిపిస్తాయి. అయితే, ఇంగ్లండ్ బౌలర్లు నిజంగానే బుమ్రాను గాయపరచాలని చూశారా అనేది చర్చనీయాంశమే.

## ఇంగ్లాండ్‌పై భారత్ గెలుపు



ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి మహిళా వన్డేలో భారత్ నాలుగు వికెట్ల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది. దీప్తి శర్మ అర్ధ సెంచరీతో రాణించింది. దీప్తి 64 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో అజేయంగా 62 పరుగులు చేయడంతో 10 బంతులు మిగిలి ఉండగానే భారత్ 259 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో ప్రపంచ కప్ కోసం డ్రెస్ రిహార్సల్స్ ఉత్సాహంగా సాగింది. జెమిమా రోడ్రిగ్స్ (54 బంతుల్లో 48)తో కలిసి 14.2 ఓవర్లలో ఆమె ఐదవ వికెట్‌కు 90 పరుగుల భాగస్వామ్యం మ్యాచ్ విన్నింగ్‌గా నిలిచింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (17) వికెట్ కోల్పోయిన భారత్ ఆల్ రౌండర్ అమంజోత్ కౌర్ (14 బంతుల్లో 20) వికెట్ ను కోల్పోయింది. దీంతో 124 పరుగులకే 4 వికెట్లు పడి కష్టాల్లో ఉన్న జట్టును దీప్తి, రోడ్రిగ్స్ భాగస్వామ్యం భారత్ ను విజయం వైపుగా నడిపించింది. భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌లోనూ సమిష్టిగా రాణించింది. బౌలర్లు క్రాంతి గౌడ్, స్నేహ్ రాణాకు తోడు తెలుగమ్మాయి శ్రీ చరణి, అమన్‌జ్యోత్ కౌర్ కూడా రాణించడంతో ఇంగ్లండ్‌ను కేవలం 258పరుగులకే పరిమితం చేసింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్ మహిళలతో రోస్ బౌల్ వేదికగా బుధవారం జరిగిన తొలి వన్డేలో ఇంగ్లండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్‌కు రెండేసి, శ్రీ చరణి, అమన్‌జ్యోత్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

## జడేజాపై విమర్శలు.. దీటుగా జవాబిచ్చిన పుజారా

లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో భారత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఆఖరి వరకూ ఒంటరి పోరాటం చేసిన విషయం తెలిసిందే. జట్టును గెలిపించేందుకు అతడు సాయశక్తులా పోరాడాడు. కానీ, దురదృష్టం కొద్దీ జట్టును గెలిపించుకోలేకపోయాడు. ఈ నేపథ్యంలో జడేజా పోరాట పటిమ చూసి కొందరు అతడిని ప్రశంసిస్తుంటే.. మరికొందరు మాత్రం విమర్శలు చేస్తున్నారు. జడేజా మరీ అంత స్లో ఇన్నింగ్స్ ఆడకుండా ఉండాల్సింది అంటూ అనిల్ కుంబ్లే, సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు కామెంట్ చేశారు. కాస్త దూకుడుగా ఆడి ఉంటే ప్రత్యర్థులపై ఒత్తిడి పెరిగేది అని వాళ్లు అభిప్రాయపడ్డారు. ఇలా వచ్చిన విమర్శలకు టీం ఇండియా బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ధీటుగా జవాబిచ్చాడు. జడేజా గొప్పగా బ్యాటింగ్ చేశాడు అని అతను పేర్కొన్నాడు. టెయిల్ ఎండర్లు వికెట్ కాపాడుకొని ఉంటే.. జడేజా నెమ్మదిగా స్కోర్‌ను లక్ష్యానికి చేరువగా తీసుకు వెళ్లేవాడని పుజారా అన్నాడు. "జడేజా వేగంగా ఆడే అవకాశం లేదు.. పిచ్ స్వభావం అలా ఉంది.. అతను గొప్పగా బ్యాటింగ్ చేశాడు. అలాంటి పిచ్‌పై పరుగు రాబట్టడం కష్టమే. అయితే జడేజా స్ట్రైక్‌రైజ్ షాట్లు ఆడి ఉంటే బాగుండేది. అది ఒక్కటే లోపమని చెప్పవచ్చు" అని పుజారా అభిప్రాయపడ్డాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో మూడు టెస్టులు జరగగా.. ఇంగ్లండ్ 2-1 తేడాతో ఆధిక్యంలో ఉంది. నాలుగో టెస్ట్ జూలై 23వ తారీఖు నుంచి మాంచెస్టర్‌లో ప్రారంభం కానుంది.




# ఆరోగ్యం



## వీళ్లకు కొబ్బరి నీళ్లు విషం కంటే డేంజర్..!



కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వేసవి అయినా, శీతాకాలమైనా, ఉదయం ఖాళీ కడుపుతో లేదా రోజులో ఏ సమయంలోనైనా కొబ్బరి నీళ్లు తాగడం ఏ సీజన్‌లోనైనా ఆరోగ్యకరమైనదిగా నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ఇందులో లభించే విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, రాగి, భాస్వరం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. దీంతో పాటు కొబ్బరి నీళ్ల వినియోగం చర్మం, జుట్టుకు కూడా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండిన కొబ్బరి నీళ్ళు తాగడం కొంతమందికి హానికరం కావచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అలాంటి వారిలో ముఖ్యంగా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదని చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని మూత్రపిండాలు ఫిల్టర్ చేయలేవు. దయాబెటిస్ ఉన్నవారు కొబ్బరి నీళ్ళు తీసుకోకూడదు. కొబ్బరి నీళ్ళలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అందులో ఉండే కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. అటువంటి పరిస్థితిలో దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కొంతమందికి కొబ్బరి నీళ్లతో అలెర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటివాళ్లకు కొబ్బరి నీళ్ల వల్ల చర్మంపై దురద, ఎరుపుదనం కలుగుతుంది. అందువల్ల, కొబ్బరి నీళ్ళు తాగిన తర్వాత వాపు లేదా అలాంటి సమస్య ఉన్నవారు దీనిని తినకూడదు. కొంతమందికి కొబ్బరి లేదా కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు కొబ్బరి నీళ్లు తాగడం హానికరం. కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ, చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన సందర్భాల్లో అనాఫిలాక్సిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మీకు కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ ఉంటే, దూరంగా ఉండటమే మేలు. అధిక రక్తపోటు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదు. అందులో ఉండే పొటాషియం బీపీ మందులతో కలిపితే హాని కలుగుతుంది. అలాగే, లో బీపీ ఉన్నవారు కూడా కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు. కొబ్బరి నీళ్లు తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గుతుంది. ఇది తలతిరగడం, అలసట, మూర్ఛ వంటి సమస్యలకు దారితీస్తుంది. అందుకే లోబీపీ సమస్యతో బాధపడేవారు కొబ్బరి నీళ్లు తాగకండి.

## పసుపు పాలు ఎప్పుడు తాగాలి..?



పసుపు కలిపిన పాలు చాలా కాలంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తున్నారు. ఎందుకంటే.. పసుపులోని కుర్కుమిన్ అనే ముఖ్యమైన పదార్థం శరీరానికి అనేక రకాలుగా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. పసుపు పాలను రోజువారీ జీవితంలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. పసుపు పాలు వ్యాధినిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పసుపులోని కుర్కుమిన్ శరీరానికి శక్తిని, రోగనిరోధక శక్తిని ఇచ్చే లక్షణాలను కలిగి ఉంటుంది. యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన పసుపును పాలల్లో కలిపి తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణకోశ సమస్యలు, గ్యాస్, అసిడిటీ వంటి వాటిని నివారించడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి పాలల్లో పసుపు కలిపి తాగడం మంచిది. పసుపులో ఉండే కుర్క్యుమిన్ మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. పసుపు పాలు తాగడం ద్వారా మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. పాలల్లో పసుపు కలిపి తాగడం.. ఎముకలు, కండరాల ఆరోగ్యానికి మంచిది.రాత్రిపూట పాలల్లో పసుపు కలిపి తాగడం వల్ల నిద్రలేమి సమస్య దూరం అవుతుంది. పసుపు పాలు తాగడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆయుర్వేదం ప్రకారం ఈ పాలని రాత్రుళ్ళు తాగటం బెటర్ అంటారు. దీంతో శరీరానికి విశ్రాంతి లభిస్తుందని చెబుతున్నారు. రాత్రుళ్లు పసుపు పాలు తాగటం వల్ల హాయిగా నిద్రపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే ఉదయం తాగితే వేరే లాభాలు ఉంటాయి. పసుపు పాలు ఉదయం తాగితే యాంటీ ఆక్సిడెంట్స్ అందుతాయి. మానసిక స్థితి మెరుగవుతుంది. ఈ గోల్డెన్ మిల్క్ తాగటం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. అలానే యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జీర్ణశక్తిని పెంచుతాయి. రాత్రి పడుకునే ముందు పసుపు పాలు తాగితే మీకు మంచి నిద్ర పడుతుంది. శరీరానికి తగినంత ఉన్నప్పుడు బాడీ తనంతట తానే రిపేర్ చేసుకుంటుంది. దీంతో కండరాలు, ఎముకల నొప్పి, వాపు నుంచి రిలాక్స్ అవ్వొచ్చు. బ్రెయిన్ మరింత రిలాక్స్ అవుతుంది. దీంతో మీ జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

## బాదం పప్పులను రాత్రినీళ్లలో నానపెట్టి..
## ఉదయాన్నే తొక్కతీసి తింటున్నారా..?



బాదంలో ఎన్నో అద్భుత గుణాలు ఉన్నాయి. ఇందులో హెల్దీ ఫ్యాట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. రోజూ బాదం తింటే చాలా లాభాలున్నాయి. అందుకే బాదం పప్పులను చాలా మంది నేరుగా తినేస్తుంటారు. మరికొందరు రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే పొట్టు తీసి తింటూ ఉంటారు. ఇలా తింటే వీటిలో ఉండే పోషకాలు రెట్టింపయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. బాదం తింటే బాడీలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. హెల్దీ వెయిట్‌తో పాటు ఎముకలు బలంగా మారతాయి. బ్రెయిన్ ఆరోగ్యంగా ఉంటుంది. అందుకోసం బాదంని ఎలా తినాలో తెలుసుకోవడం మంచిది. నానబెట్టిన తర్వాత బాదం పప్పును తినవలసిన అవసరం లేదని పోషకాహార నిపుణులు అంటున్నారు. బాదం పప్పును నానబెట్టడం వల్ల ఫైటిక్ యాసిడ్ తగ్గుతుంది. ఫైటిక్ యాసిడ్‌లో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ , క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయి. మీరు నానబెట్టిన బాదం పప్పులో ఫైటిక్ యాసిడ్ ఉండదు. ప్రస్తుత రోజుల్లో చాలా మంది తరచుగా నానబెట్టిన బాదం పప్పును తినడానికి ముందు తొక్కను తొలగిస్తారు. అయితే బాదం తొక్కలో పోషకాలు కూడా నిండి ఉంటాయి. బాదం తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు మొదలైనవి ఉంటాయి. ఇవి శరీరం నుండి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు బాదం పప్పును నానబెట్టకుండా చిరుతిండిగా తినవచ్చు. మీరు వాటిని తినడంలో ఇబ్బంది ఉంటే, బాదం పప్పును నానబెట్టి, తొక్క తీయకుండా తినండి. బాదం పొట్టులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. గుప్పెడు బాదం పప్పుల్లో 4-5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది డైజెషన్‌కు చాలా అవసరం. అంతేకాదు, ఫైబర్ కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంచి, బరువు తగ్గేలా చేస్తుంది. బాదం పొట్టులో ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీర కణాలను డ్యామేజ్ చేసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. విటమిన్ ఇతో కలిసి ఇవి మరింత బలంగా పనిచేసి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. బాదం పొట్టులో టానిన్లు ఉంటాయి. ఇవి మనం తినే ఆహారంలోని పోషకాలు శరీరం బాగా గ్రహించేలా చేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచి, బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి కూడా ఇవి అవసరమవుతాయి. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. పొట్టు తీసిన బాదం పప్పుల కంటే, పొట్టుతో తిన్న బాదం పప్పులే కొలెస్ట్రాల్ తగ్గించడంలో బాగా పనిచేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి.

## యాపిల్ విత్తనాలు తినేస్తున్నారా?



కొందరు యాపిల్ పండ్లను తినేటప్పుడు తొక్క తీసి లోపల ఉన్న విత్తనాలను కూడా తొలగించి తింటారు. కానీ కొంతమంది ఆ విత్తనాలను కూడా కలిపి తినేస్తుంటారు. యాపిల్ విత్తనాలు తినడం వల్ల అనేక సమస్యలకు దారితీస్తుందని నిపుణులు చెబుతారు. యాపిల్ గింజల్లో సాధారణంగా అమిగ్డాలిన్ అనే విషపూరిత సమ్మేళనం ఉంటుంది. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల పలు వ్యాధులకు దూరంగా ఉంచవచ్చని వైద్యులు చెబుతుంటారు. యాపిల్ పండులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇందులో లభించే విటమిన్లు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. కొందరు ఆపిల్స్‌ను తొక్క తీసి లోపల ఉన్న విత్తనాలను తొలగించి తింటారు. కానీ కొంతమంది ఆ విత్తనాలను కూడా కలిపి తినేస్తుంటారు. యాపిల్ విత్తనాలు తినడం వల్ల అనేక సమస్యలకు దారితీస్తుందని నిపుణులు చెబుతారు.ఆపిల్ గింజల్లో సాధారణంగా అమిగ్డాలిన్ అనే విషపూరిత సమ్మేళనం ఉంటుంది. ఆపిల్ గింజలను తిన్నప్పుడు, అమిగ్డాలిన్ శరీరంలో హైడ్రోజన్ సైనైడ్‌గా మారుతుంది. ఇది శరీరానికి చాలా హానికరం. అందుకే పెద్ద మొత్తంలో ఆపిల్ గింజలను తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అమిగ్డాలిన్ ఎక్కువగా ఆపిల్, బాదం, ఆప్రికాట్లు, పీచెస్, చెర్రీస్ మొదలైన పండ్లలో కనిపిస్తుంది.ఇది శరీర కణాలకు ఆక్సిజన్ చేరకుండా నిరోధిస్తుంది. అంతే కాదు చిన్న మొత్తంలో సైనైడ్ కూడా శరీరానికి స్వల్పకాలిక నష్టాన్ని కలిగిస్తుంది. ఇది తలనొప్పి, గందరగోళం, అలసట, బద్ధకం వంటి సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో పెద్ద మొత్తంలో సైనైడ్ చేరితే అధిక రక్తపోటు, స్ట్రోక్, మూర్ఛ వంటి తీవ్రమైన సమస్యలు సంభవించవచ్చు.కొన్నిసార్లు ఇది కోమా, మరణానికి కూడా దారితీస్తుంది. అమిగ్డాలిన్ ప్రాణాంతకం కాకపోయినా ఇది శరీరానికి హానికరం. అందుకే చిన్న పిల్లలకు యాపల్ ఇచ్చినప్పుడు విత్తనాలను తొలగించాలి.

## 7 వేల అడుగులు నడిస్తే చాలు..

వేగవంతమైన జీవితంలో, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఒక పెద్ద సవాలుగా మారింది. చెడు జీవనశైలి, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల నిరాశ, చిత్తవైకల్యం వంటి తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, ఒక సాధారణ అలవాటు మీ శరీరాన్ని, మనస్సును చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. డిప్రెషన్ అనేది ఒక మానసిక ఆరోగ్య సమస్య. ఈ సమయంలో ఎంతటి నిర్ణయాలను అయినా తీసుకోవడానికి వెనకాడరు. డిమెన్షియా అనేది మెదడు సామర్థ్యం తగ్గడం. దీనిలో జ్ఞాపకశక్తి, ఆలోచన, నిర్ణయం తీసుకునే సామర్థ్యం ప్రభావితమవుతాయి. ఈ వ్యాధులు ఎక్కువగా జీవనశైలి లోపం, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారం, పెరుగుతున్న వయస్సు వల్ల సంభవిస్తాయి. క్రమం తప్పకుండా నడవడం శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. మెదడును చురుగ్గా చేస్తుంది. ఇది ఈ వ్యాధుల ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తుంది. డిప్రెషన్ , డిమెన్షియాతో బాధపడుతున్న వ్యక్తి మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా నష్టపోతాడు. డిప్రెషన్ నిద్ర సమస్యలు, ఆకలి లేకపోవడం, బలహీనమైన రోగనిరోధక శక్తి, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. అదే సమయంలో డిమెన్షియా క్రమంగా మెదడు పనితీరును తగ్గిస్తుంది. ఒక వ్యక్తి రోజువారీ పనులను గుర్తుంచుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం కష్టతరం చేస్తుంది. ఇటువంటి పరిస్థితిలో సకాలంలో జాగ్రత్త తీసుకోకపోతే ఈ వ్యాధులు ఒక వ్యక్తి జీవిత నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. కాబట్టి రోజూ 7000 అడుగులు నడవడం వంటి చిన్న అలవాట్లు ఈ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఇది శరీరానికి మెరుగైన ఆక్సిజన్ సరఫరాను, మంచి రక్త ప్రసరణను, హార్మోన్ల సమతుల్యతను నిర్వహిస్తుంది. మీరు రోజూ 7000 అడుగులు నడిచినప్పుడు, శరీరంలో ఎండార్ఫిన్లు, సెరోటోనిన్ వంటి సంతోషకరమైన హార్మోన్ల స్థాయి పెరుగుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. దీనితో పాటు క్రమం తప్పకుండా నడవడం వల్ల మెదడు కణాలు చురుగ్గా ఉంటాయి.

## కచ్చితంగా తినాల్సిన కూరగాయ ఇది



వర్షాకాలం ప్రారంభం కాగానే మార్కెట్లలో, రోడ్ల పక్కన బోడకాకరకాయలు విరివిగా కనిపిస్తాయి. కొందరు వీటి ధర ఎక్కువని కొనడానికి వెనకాడుతుంటారు. కానీ, ఈ కూరగాయలో ఉండే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే మాత్రం అస్సలు వదులుకోరు. ముఖ్యంగా యువత వీటిని తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. బోడకాకరకాయలో చికెన్, మటన్ కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.వర్షాకాలంలో విరివిగా లభించే బోడకాకరకాయ కేవలం రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన జంటలకు ఇది ఒక వరమని నిపుణులు చెబుతున్నారు. విటమిన్లు, మినరల్స్ సమృద్ధి: బోడకాకరకాయలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల జీవక్రియలు సమర్థవంతంగా పనిచేస్తాయి. ఇది రక్త ప్రసరణలో అడ్డంకులను తొలగిస్తుంది. జుట్టు రాలడం, చర్మంపై ముడతలు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. మానసిక ప్రశాంతత: కొత్తగా పెళ్లయిన జంటలకు బోడకాకరకాయ ఒక వరం లాంటిది. ఇందులో ఒత్తిడిని, టెన్షన్‌ను దూరం చేసే కారకాలున్నాయి. ఇది ఆందోళనను నిరోధించి, మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది. అందుకే వర్షాకాలంలో దీనిని తప్పకుండా తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.శరీర శుద్ధి: బోడకాకరకాయలను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలు మలం, మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. ఇది శరీరాన్ని శుభ్రపరుస్తుంది.దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ: రక్తపోటు (బీపీ), మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో కూడా ఇది సహాయపడుతుంది. అందుకే ఖరీదైనప్పటికీ, బోడకాకరకాయలను మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిదని అంటారు.చర్మ, ఋతుక్రమ సమస్యలు: దీని రసం, వేపుడు వంటివి చర్మంపై మొటిమలు, దద్దుర్లు, అలర్జీలను నిరోధిస్తాయి. అలాగే, ఋతుక్రమ సమయంలో కడుపు నొప్పితో బాధపడేవారికి ఇది తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. బోడకాకరకాయను కూరగా, జ్యూస్‌గా లేదా వేపుడుగా ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి మంచిదే. ఈ వర్షాకాలంలో ఈ పోషకవిలువలున్న కూరగాయను మీ ఆహారంలో భాగం చేసుకోండి.



# వ్యాపారం



## తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్ రేట్స్




బంగారం కొనుగోలు చేసేవారికి తీపి కబురు. నేడు బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. భారతదేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి ఉండదు. చాలా మంది ఎక్కువగా కొనుగోలు చేసే దానిలో బంగారమే ముందుంటుంది. మరీ ముఖ్యంగా మహిళలకు బంగారం చాలా ఇష్టం ఉంటుంది. అందుకే వారు ఏ చిన్న శుభ కార్యం జరిగినా సరే బంగారమే కొనుగోలు చేయాలి అనుకుంటారు. ఇక ప్రస్తుతం బంగారం ధరలు విపరీతంగా పెరుగుతూ లక్షకు చేరువ అవుతున్న విషయం తెలిసిందే. దీంతో సామాన్యులు బంగారం కొనుగోలు చేయడానికే భయపడుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. కానీ నేడు ( గురువారం) బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. కాగా, మనం నేడు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,270, 22 క్యారెట్ల బంగారం తులం రూ.90,990, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,450గా ఉంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,270, 22 క్యారెట్ల బంగారం తులం రూ.90,990, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,450గా ఉంది. గుంటూరులో 24 క్యారెట్ల బంగారం ధర తులం రూ.99,270, 22 క్యారెట్ల బంగారం తులం రూ.90,990, 18 క్యారెట్ల బంగారం తులం రూ.74,450గా ఉంది. మిగతా అన్ని నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. జూలై 17, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,270 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.90,990గా ఉంది. జూలై 16, 2025 బుధ వారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,780గా ఉండగా,నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.99,270గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.91,000గా ఉండగా, నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.90,990గా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,270 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,990 లుగా ఉంది. ఇక నేడు సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. కిలో వెండి పై రూ.100 తగ్గడంతో కేజీ వెండి రూ.1,23,900గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,270 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,990లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,900 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,270. 22 క్యారెట్ల ధర రూ.90,990లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,23,900లుగా ఉంది.

## మేక్ ఇన్ ఇండియాకు తూట్లు..!



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియాకు అమెరికా తూట్లు పొడిచే ప్రయత్నంలో ఉంది. ఇప్పటికే దేశంలో మందగమనాన్ని ఎదుర్కొంటున్న తయారీ రంగం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలతో మరింత ఒత్తిడిని ఎదుర్కొనే సంకేతాలు కనబడుతున్నాయి. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న నాలుగు రోజుల వాణిజ్య చర్చలు గురువారం నాటితో ముగియనున్నాయి. ఆగస్టు 1 గడువు ముందు తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకునే దిశగా చర్చలు వేగంగా సాగుతున్నాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పాడి రంగం, స్టీల్, ఆల్యూమినియం, ఆటోమొబైల్ రంగాలు ఈ చర్చలలో కీలక అంశాలుగా ఉన్నాయి. ఈ చర్చల వివరాలను ఇరు దేశాలు చాలా రహస్యంగా ఉంచుతున్నాయి. భారత అధికారులు ఎలాంటి అంశాలను బయట పెట్టడం లేదు. ఈ సంప్రదింపుల్లో అమెరికా ఒత్తిడికి భారత్ తలొగ్గితే ముఖ్యంగా స్టీల్, ఫార్మా, ఆటో పరిశ్రమ రంగాలు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుఎస్‌లో పూర్తిగా తయారయిన విద్యుత్ వాహనాలు భారత్‌కు భారీగా దిగుమతి కానున్నాయి. దీంతో ఇక్కడి వాహన పరిశ్రమ గడ్డుకాలాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఫార్మా రంగంపై యుఎస్ అధిక టారిఫ్‌లు విధిస్తే ఎగుమతులు తగ్గనున్నాయి. మరోవైపు స్టీల్ రంగంలో 50 శాతం టారిఫ్‌లు ఎగుమతులను దెబ్బతీయనున్నాయి. దీంతో భారత్‌లోని ఈ పరిశ్రమల్లో తయారీ తగ్గనుంది. స్టీల్ ఉత్పత్తులపై అధిక టారిఫ్‌ల వల్ల 2024-25లో ఆ రంగం ఎగుమతులు 2.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ టారిఫ్‌లను 20 శాతం కంటే తక్కువకు తగ్గించాలని భారత్ కోరుతోంది. మరోవైపు తనకు ఆకర్షణీయమైన ఒప్పందం కోసం అమెరికా అన్ని ఒత్తిడిలను చేస్తోందని సమాచారం. అమెరికా తన ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) కంపెనీలైన టెస్లా, ఫోర్డ్‌కోసం భారత మార్కెట్‌లో సులభమైన ప్రవేశం కోరుతోంది. ప్రస్తుతం వీటిపై ఉన్న 70-100 శాతం దిగుమతి సుంకాలను తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. అదనంగా బ్యాటరీలు, సెమీకండక్టర్ తదితర ఆటో కాంపోనెంట్‌లపై 15-30 శాతం సుంకాలను తగ్గించాలని అడుగుతోంది. తక్కువ సుంకాలను విధిస్తే రెడీమేడ్ కార్లను భారత్‌కు ఎగుమతి చేయాలని యుఎస్ భావిస్తోంది. ఇందుకు టెస్లా కార్ల దిగుమతినే ముఖ్య ఉదాహరణ. కాగా.. భారత్ ఇక్కడి వాహనాల కంపెనీలకు మద్దతుగా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉత్పత్తిని పెంచేలా ప్రోత్సాహాలను ఇస్తుంది. ఒక వేళ అమెరికా కంపెనీలకు సులభ మార్కెట్‌ను అనుమతిస్తే.. ఇక్కడి వాహన పరిశ్రమలు ఆర్థిక ఒత్తిడిలోకి జారుకునే ప్రమాదం ఉంది.

## స్వల్ప నష్టాల్లో స్టాక్‌మార్కెట్లు..




భారత్‌తో ఇండోనేసియా తరహా వాణిజ్య ఒప్పందం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం మదుపర్లను కలవరపెడుతోంది. అలా అయితే దేశీయ తయారీ రంగానికి ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రష్యాతో వ్యాపారం చేస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని భారత్, చైనాలకు నాటో దేశాలు హెచ్చరికలు చేయడం కూడా మార్కెట్లను కలవరపరుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో కదలాడుతున్నాయి. బుధవారం ముగింపు (82, 634)తో పోల్చుకుంటే గురువారం ఉదయం వంద పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 100 పాయింట్లు కోల్పోయి 82, 532 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 69 పాయింట్ల నష్టంతో 82, 565 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 22 పాయింట్ల నష్టంతో 25, 189 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బ్లూ స్టార్, ఏంజెల్ వన్, ప్రెస్టీజ్ ఎస్టేట్, సోనా బీఎల్‌డబ్ల్యూ, కేఈబీ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనియన్ బ్యాంక్, మ్యాక్స్ ఫైనాన్సియల్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఇండియన్ బ్యాంక్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 5 పాయింట్ల స్వల్ప నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.83గా ఉంది.

## ఎన్ఐఆర్ఎం- సిబీ మైనింగ్ మధ్య ఎంఓయూ




మైనింగ్, మౌలిక సదుపాయాల రంగంలో కంట్రోల్డ్ బ్లాస్టింగ్ టెక్నాలజీని ఉపయోగించేందుకు ఓ ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన గనుల మంత్రిత్వశాఖ కింద పనిచేసే స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ఐఆర్ఎం), సిబీ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ కలిసి దేశవ్యాప్తంగా ప్రాజెక్టులలో సహకరించుకోవడానికి ఒక ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ ఎంఓయూ మీద సిబీ సంస్థ వ్యవస్థాపకుడు, ఎండీ సిబీ లూకోస్, ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ (అదనపు చార్జి) డాక్టర్ శ్రీపాద్ ఆర్ నాయక్ బుధవారం సంతకాలు చేశారు. ఈ రెండు సంస్థలకు ఉన్న సాంకేతిక నైపుణ్యంతో దేశవ్యాప్తంగా కీలకమైన ప్రాజెక్టులలో సురక్షితంగా, కచ్చితంగా, సరికొత్త సృజనాత్మక పద్ధతుల్లో బ్లాస్టింగ్ పరిష్కారాలకు దారి చూపుతాయి.2000 సంవత్సరంలో హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ప్రారంభించిన సిబీ మైనింగ్ దేశంలో కంట్రోల్డ్ బ్లాస్టింగ్ విషయంలో నైపుణ్యం ఉన్న సంస్థల్లో ఒకటిగా మంచి గుర్తింపు పొందింది. జాతీయ రహదారులు, విద్యుత్ ప్రాజెక్టులు, మైనింగ్‌లో వ్యర్థాల తొలగింపు, ఉత్పత్తి పెంపుదల కోసం తవ్వకాలు, రాళ్ల బ్లాస్టింగ్ పనులను ఈ ఎన్ఐఆర్ఎం, సిబీ మైనింగ్ మధ్య ఒప్పందం ఈ ఒప్పందం సురక్షిత, ఖచ్చితమైన బ్లాస్టింగ్ పరిష్కారాలను అందించి, బొగ్గు తవ్వకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని పెంచుతుందని ఆ సంస్థలు పేర్కొన్నాయి. ఈ ఒప్పందంపై సిబీ మైనింగ్ ఎండీ సిబీ లూకోస్, ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ డాక్టర్ శ్రీపాద్ ఆర్. నాయక్ సంతకాలు చేశారు.

## కాకినాడ ఎల్ఎన్‌జీ టెర్మినల్ ప్రాజెక్టులో కదలిక



ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ వద్ద క్రౌన్ ఎల్ఎన్‌జీ హోల్డింగ్స్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేసే ఎల్ఎన్‌జీ టెర్మినల్ ప్రాజెక్టుకు సంబంధించి మరో అడుగు ముందుకు పడింది. ఈ టెర్మినల్‌ను అనుసంధానం చేస్తూ పైప్‌లైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (పీఐఎల్) పైప్‌లైన్ ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించిన అవగాహనా ఒప్పందం (ఎంఓయూ)పై ఇటీవల క్రౌన్ ఎల్ఎన్‌జీ హోల్డింగ్స్ సీఈఓ స్వపన్ కటారియా, పీఐఎల్ ఎండీ అఖిల్ మెహరోత్రా సంతకాలు చేశారు. క్రౌన్ ఎల్ఎన్‌జీ.. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని రీగ్యాసిఫికేషన్ చేసి దేశ ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని వినియోగదారులకు ఈ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తుంది. రూ.9,000 కోట్ల ప్రాజెక్టు: కాకినాడ ఎల్ఎన్‌జీ ప్లాంట్ కోసం క్రౌన్ ఎల్ఎన్‌జీ హోల్డింగ్స్ రూ.9,000 కోట్ల వరకు ఖర్చు చేయనుంది. వచ్చే ఏడాది నిర్మాణం ప్రారంభించి నాలుగేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏటా 72 లక్షల టన్నుల ఎల్ఎన్‌జీ దిగుమతి సామర్థ్యంతో ఏర్పాటు చేసే కాకినాడ ఎల్ఎన్‌జీ టెర్మినల్ కోసం కృష్ణ గోదావరి ఎల్ఎన్‌జీ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక అనుబంధ కంపెనీని కూడా ఏర్పాటు చేసింది. కాగా ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ట్రస్ట్ (ఇన్విట్).. స్పెషల్ పర్పస్ వెహికల్‌గా పీఐఎల్ ఉంది. ఈ సంస్థ గుజరాత్‌లోని బరూచ్ నుంచి కాకినాడ వరకు దాదాపు 1,400 కిలోమీటర్ల పైప్‌లైన్‌ను నిర్వహిస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా మరికొన్ని సంస్థలు ఇక్కడ క్షేత్రాల నుంచి సహజ వాయువును రవాణా చేసేందుకు ఈ పైప్‌లైన్‌ను ఉపయోగిస్తున్నాయి.

## క్రోమా భాగస్వామ్యంతో ఆఫ్‌లో విస్తరిస్తున్న డ్రీమ్ టెక్నాలజీ




డ్రీమ్ టెక్నాలజీ ఆఫ్ లైన్ ఉనికిని క్రోమా భాగస్వామ్యంతో ప్రకటించింది. అది మార్కెట్ లో దాని ఎదుగుదలకి సంబంధించిన ఒక ముఖ్యమైన అడుగు వేసింది. ఈ బలమైన డిమాండ్ ను అనుసరించి అమెజాన్ ఇండియా విజయంతో నిలకడతో విజయాన్ని సాధించాలని అనుకుంటుంది. ఈ బ్రాండ్ ఇప్పుడు తెలివైన శుభ్రత, గ్రూమింగ్ ఆధునీకరణలను నేరుగా వ్యక్తిగత రీటైల్ షాప్లలోకి తీసుకొని వస్తుంది. అది దాని ఉత్పత్తులను మరింత చేరువ చేస్తుంది. అది విస్తరిస్తూ వారి ఉత్పత్తులను భారత వినియోగదారులకు మరింత చేరువ చేస్తుంది. విస్తరణ ప్రణాళిక లో భాగంగా, డ్రీమ్ ఇండియా ఉత్పత్తుల రేంజ్ అనేది ఎంచుకున్న అన్ని క్రోమా స్టోర్స్ లో సుమారు 20ం నగరాల్లో మెట్రో లతో పాటు, టైర్ 1 ‌ టైర్ 2 నగరాల్లో అందుబాటులో ఉంటుంది. ఈరోజు నుంచి మొదలుపెట్టి వినియోగదారులు "డ్రీమ్ జోన్" ని క్రోమా స్టోర్స్ ద్వార సందర్శించవచ్చు. మీరు డ్రీమ్ మెరుగైన, ఆధునిక ఉత్పత్తులను అనగా రోబోటిక్ వ్యాక్యూమ్లు, కార్డ్ లేని స్టిక్ వ్యాక్యూమ్, తడి - పొడి వ్యాక్యూమ్ లను, గ్రూమింగ్ ఉత్పత్తులను అందిస్తుంది. వినియోగదారులకు డ్రీమ్ ఆధునిక ఉత్పత్తుల ఎకో వ్యవస్థ ని అందించడం ద్వార, ఈ బ్రాండ్ గృహిణుల మనసులకు దగ్గర వెళ్ళాలి అనుకుంటుంది. అది పనితీరుని మెరుగుపరుచుకోవడం లేదా లక్షణాలను అర్థం చేసుకోవడం అయినా సరే, వినియోగదారులు ఇప్పుడు డ్రీమ్ తెలివైన ఇంటి పరిష్కారాలను కొనుగోలు నిర్ణయం తీసుకునే ముందు అడిగి తెలుసుకోవచ్చు. "అంతర్జాతీయంగా ఇండియా అనేది ఒక అత్యంత ఉత్తేజితకరమైన మార్కెట్. ఇండియాలో డ్రీమ్ యొక్క ప్రయాణంలో క్రోమాతో భాగస్వామ్యం అనేది చాలా ముఖ్యమైన మైలురాయి. మొదటిసారిగా వినియోగదారులు మా స్టోర్స్ కి వచ్చి మా ఉత్పత్తులను దగ్గర నుంచి అనుభూతి చెందవచ్చు.

వార్తాతరంగాలు
శనివారం 26 జూలై 2025

# దొంగతనాలను అరికట్టేందుకు నిఘా నేత్రాలు...

ముందస్తు జాగ్రత్తలతో నేరాలు అదుపులోకి

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్ జులై 25 (స్కైన్యూస్)** దొంగతనాలను అరికట్టేందుకు వాణిజ్య వ్యాపార సంస్థలలో మరియు ఫైనాన్స్ మరియు బ్యాంకు కార్యాలయాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా అన్ని వైపులా కవర్ అయ్యే విధంగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచించారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో బంగారు దుకాణాల యజమానులు మరియు బ్యాంకు మేనేజర్లు ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులతో అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రోజురోజుకు దొంగతనాల సంఖ్య పెరిగిపోతున్నాయని అలాంటి సందర్భంలో నిందితులను గుర్తించేందుకు ప్రతి ఒక్కరు 360 డిగ్రీస్ లో కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు రెండు విధాలుగా రికార్డు అయ్యే విధంగా ఎన్ వి ఆర్ తోపాటు క్లౌడ్ లో కూడా రికార్డు అయ్యే విధంగా చూసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలకు అలారం వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను పూర్తిస్థాయిలో నివారించవచ్చని దిశా నిర్దేశం చేశారు. కార్యాలయాలలో పనిచేసే సిబ్బందిపై కూడా వ్యక్తిగతంగా నిఘాను ఉంచాలని దుకాణ యజమానులు మరియు బ్యాంకు లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేటప్పుడు ముందు భాగంలో రోడ్డు ఎడమ మరియు కుడి వైపు రికార్డు అయ్యే విధంగా అయ్యే విధంగా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వివరించారు ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి రామేశ్వర్ డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ బిలియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లంపల్లి రమేష్ బాబు తో పాటు పలువురు వ్యాపారులు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు

# డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు నిధులను కేటాయించాలి...




**నాగర్ కర్నూల్ జులై 25 (స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో నెలకొని ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే నిధులను కేటాయించి వ్యవస్థను మెరుగుపరచాలని బహుజన సమాజ్ పార్టీకి అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ డిమాండ్ చేశారు శుక్రవారం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ చౌరస్తాలో డ్రైనేజీ పనులు పూర్తి చేయకుండా వదిలి వేయడం ద్వారా వర్షపునీరు సెల్లార్ లోకి వస్తున్నాయని దానిని కూడా యజమానులు మూసివేస్తే డ్రైనేజీ నీరు మొత్తం ప్రధాన రహదారిపై నిలుస్తుందని గుర్తు చేశారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని ప్రజా రవాణాకు మరియు రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు బండి పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరు యోగాను అభ్యసించాలి

**నాగర్ కర్నూల్ జులై 25 (స్కైన్యూస్)** ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి ఆరోగ్య సంరక్షణకు యోగాను అభ్యసించాలని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం సునీత నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలో యోగాలో నిష్ణాతులైన శివానంద స్వామి ఆధ్వర్యంలో ఇప్పటివరకు మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయడం జరిగిందని ఈనెల 27 ఆదివారం నుండి 4వ విడత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. యోగ ద్వారా అధిక బరువు తగ్గడంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని బిపి షుగర్ వంటి దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభ్యమవుతుందన్నారు. ఈ యోగా శిక్షణ తరగతులను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం రాంనగర్ కాలనీలో టిటిడి కళ్యాణమండపం లో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 7 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 7:30 వరకు శిక్షణ ఉంటుందని ఆయన తెలిపారు

# హైదరాబాద్ సంస్కృతిలో గంగా-జమునా సంగమం వంటి నాయకుడు బండారు దత్తాత్రేయ



**జులై 25: (స్కై న్యూస్ )** శుక్రవారం ఉదయం, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నల్లకుంట కూరగాయల మార్కెట్‌లో గల మాజీ ఛైర్మన్, తెలంగాణ బీసీ కమిషన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు నివాసానికి స్వయంగా వచ్చి తన ఆత్మకథ పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ, "డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు నిబద్ధతతో పనిచేసిన బీసీ ఉద్యమకారుడు, బీసీ వర్గాల మేధావి. %దీఆ% కమిషన్ ఛైర్మన్‌గా వకుళాభరణం చేసిన సేవలు గొప్పవి" అని అన్నారు. డా. వకుళాభరణం మాట్లాడుతూ, "దత్తాత్రేయ హైదరాబాద్ సంస్కృతిలో గంగా-జమునా సంగమం వంటి విలువలతో జీవించే రాజకీయ నాయకుడిగా ఉన్నారని ఆయనను కొనియాడారు. అలాంటి వ్యక్తి మా ఇంటికి స్వయంగా రావడం మా కుటుంబానికి గౌరవదాయకమైన క్షణం" అని తెలిపారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ వకుళాభరణం దంపతులను శాలువాతో సత్కరించి, శ్రీకృష్ణ కాంస్య విగ్రహం మరియు తన ఆత్మకథ పుస్తకాన్ని అందజేశారు. వకుళాభరణం కూడా దత్తాత్రేయకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. వకుళాభరణం సతీమణి సుధా శ్రీ, కుమారుడు ప్రహ్లాద్ పాల్గొన్నారు. అనంతరం దత్తాత్రేయ కుటుంబ సభ్యులతో సుమారు గంటసేపు స్నేహపూర్వకంగా ముచ్చటించారు.

# భయం వీడి ధైర్యంగా ముందుకు సాగాలి

మహిళలు అండగానిలిచి ఆశీర్వదించాలి.

ఉచిత బస్సు ప్రయాణంతో చిరు వ్యాపారులకు లబ్ధి.

పైకు మోరాయించడం పై విమర్శలు.



**నాగర్ కర్నూల్ జులై 25 (స్కై న్యూస్)** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు భయం వీడి ముందుకు రావాలని లేదంటే అణిచివేస్తారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డీఎం యాదయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఉచిత బస్సు ప్రయాణం లబ్దిదారుల కృతజ్ఞతల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ ఆర్థిక సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని వివరించారు. 200 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం టీజీఎస్ఆర్టీసికి 6680 కోట్ల రూపాయల నగదును చెల్లించడం జరిగిందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణంతోపాటు మహిళా సంక్షేమానికి 500 కే సిలిండర్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని వివరించారు. మహిళా లోకం పెద్ద ఎత్తున ఇటీవల మహిళా సంబరాలను జరుపుకోవడం జరిగిందని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడంతో పాటు వ్యాపారంలో రాణించేందుకు పెట్రోల్ పంపులు నిర్వహణ బస్సుల కొనుగోలుకు సోలార్ ప్లాంట్ నిర్వహణకు రుణాలను పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి మహిళలు అండగా నిలిచి ఆశీర్వదించాలని త్వరలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు ఇతర ప్రాంతాలలో వస్తువులను కొనుగోలు చేసి స్వంత గ్రామంలోనే చిరు వ్యాపారం చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని ఇదంతా ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రయాణికులను సన్మానించారు ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను పంపిణీ చేశారు కార్యక్రమం కొనసాగుతున్నంతసేపు మైకు మోరాయిస్తుండడంపై అక్కడికి చేరుకున్న ప్రయాణికులు మరియు నాయకులు సర్వత్ర విమర్శించారు ఒక పెద్ద కార్యక్రమం చేసే సందర్భంలో డిపో అధికారులు మైకును కూడా సరిగ్గా ఏర్పాటు చేసుకోకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు మైకు లేకుండానే తన ప్రసంగాన్ని పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు కావలి శ్రీనివాసులు జక్కా రాజ్ కుమార్ రెడ్డి మలిశెట్టి పద్మమ్మ సునీంద్ర నాయకులు బాదం నరేందర్ కొండ నాగేష్ కృష్ణారెడ్డి సంపత్ కుమార్ తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# మేనిఫెస్టో అమలు చేయాలి





**జోగులాంబ గద్వాల, జులై 25 (స్కై న్యూస్):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో వరంగల్ రైతు డిక్లరేషన్ రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి, గత 19 నెలలుగా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణమ్మ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రైతుల పక్షాన జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ %దీవీ%.సంతోష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీని అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి 19 నెలల పాలన పూర్తయినా, నేటికీ 60శాతం మంది రైతులకు రుణమాఫీ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం చాలా బాధ కరం అని అన్నారు.. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్, రబీ కలుపుకుని ఏడాదికి రూ.15,000 ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని, నేటి వరకు కాలయాపన చేసి ఖరీఫ్, రబీకు కలిపి రూ.12,000లకు కుదిస్తున్నామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు మూడు పంటలకు ఎగనామం పెట్టి, స్థానిక సంస్థల ఎన్నికలకు రైతు వ్యతిరేకతకు భయపడి ప్రస్తుత ఖరీఫ్కు ఎకరాకు కేవలం రూ.6,000 మాత్రమే విడుదల చేయడం అన్యాయమని న్నారు.. రాష్ట్రంలో తాము అధికారంలోకి రాగానే సమగ్ర పంటల బీమా పథకాన్ని, రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి, 19 నెలల పాలన గడుస్తున్నా నేటి వరకు పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. కేంద్రంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పంటల బీమా యోజన) పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తేవడం లేదని ఇది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యం అని అన్నారు..

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం,**

వరంగల్ రైతు డిక్లరేషన్లో 10 రకాల పంటలకు బోనస్ ఇస్తి, రైతాంగానికి అండగా నిలబడతామని చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం వడ్లకు మాత్రమే ఇస్తామని, అవి కూడా సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని రైతాంగాన్ని మోసం చేసింది.

**డిమాండ్లు..**

ఎటువంటి ఆంక్షలు లేకుండా మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల వ్యవసాయ రుణ మాఫీ హామీని సంపూర్ణంగా అమలు చేయాలని అన్నారు.. 10 రకాల పంటలకు- వరి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరకు, జొన్న పంటలకు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.. రైతు భరోసా ఎకరాకు రూ. 15 వేలు చెల్లించాలి.రైతు భరోసాను కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు..ప్రతి జిల్లాలో విజిలెన్స్ %ఆ% మానిటరింగ్ విభాగం ఏర్పాటుచేసి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు బలరాం రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,ఓబీసి మోర్చ్ అధ్యక్షుడు దాస్,రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్,మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీపాద రెడ్డి ,టి.శ్రీనివాసులు,బిజెపి నాయకులు పాండు ,ధీర్జీవాల కృష్ణ ,గోకారి, మాల్ దొడ్డి,పాండు రెడప్ప,మోహన్ రెడ్డి,తదితరులు ఉన్నారు..

# పల్ల బుజుర్గ్ ప్రాంతంలో బోరు నీటి పనులను ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి





**నారాయణపేట జులై 25( స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని పల్ల బుజుర్గ్ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టినట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. నారాయణపేట జిల్లా నారాయణపేట మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని పల్ల బుజుర్గ్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న బోరు నీటి పనులకు శ్రావణమాసం మొదటి రోజు అయిన శుక్రవారం రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, కాలనీ పెద్దలతో కలిసి పనులను పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పల్ల బుజుర్గ్ ప్రాంతంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, బోరు నీటి ఏర్పాటు కోసం అడిగిన వెంటనే భీష్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి బోరు నీటి పనులకు శంకుస్థాపన చేసి శుక్రవారం పనులను ప్రారంభించారని పేర్కొన్నారు. తమ ప్రాంతంలో బోరు నీటి ఏర్పాటుతో కాలనీలో నీటి సమస్య తీరుతుందని తెలిపారు. అందుకు సహకరించిన రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**బోరు ఏర్పాటుతో తీరనున్న నీటి సమస్య: రాజ్ కుమార్ రెడ్డి**

పల్ల బుజుర్గ్ ప్రాంతంలో బోరు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో నీటి సమస్య తీరుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో బోరును ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని కాలనీవాసులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు శ్రీకాంత్, గద్దం సిద్ధు, కనికి శ్యామ్, ఎల్లప్ప, క్యాతనపల్లి శివ, పరిగి శ్రీనివాస్ రెడ్డి, పుర బాలప్ప, లింగప్ప, ఫరీద్, జమీర్, చాంద్, ఫౌండేషన్ సభ్యులు గద్దం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, చల్లా వెంకటేష్, శ్రీనివాస్, ఎం.సంతోష్, నర్సింహానాయుడు, అశోక్, నందుకుమార్, నర్సింహ, చాముకూర నగేష్, రాజప్పగౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలను అందిస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.



**నాగర్ కర్నూల్ జులై 25 (స్కై న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందించే బాధ్యతను తీసుకుంటుందని నియోజకవర్గంలో లబ్ధిదారులకు అండగా నిలుస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని తిమ్మాజీపేట నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ మరియు తెలకపల్లి మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మరియు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకం పేదవాడికి చేరే విధంగా అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు ఎన్ని కష్టాలు ఎదురైనా రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల నిధులను మంజూరు చేయడం జరుగుతుందని బాధ్యత రహితంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పేదవారికి కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు మండల పార్టీ అధ్యక్షులు కోట్రయ్య తిమ్మాజీపేట మండల నాయకులు మల్లయ్య గౌడ్ ప్రదీప్ తెలకపల్లి మండల బండా పర్వతాలు తోపాటు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

# జి కె ఓ సీ- వీకే కోల్ మైన్ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల మహిళలకు స్థిరమైన ఉపాధి

## అవకాశాలు అందించడం ఎస్సీసీఎల్ మేనేజ్‌మెంట్‌కు ఒక సామాజిక బాధ్యతా భావానికి ప్రతీక.

**సింగరేణి జూలై 25 (స్కై న్యూస్ ):**సి%ఒ%ఎండి ఎన్. బాలరాం ఐ ఆర్ ఎస్ మార్గదర్శకత్వంలో ఎం షాలెం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం అధ్వర్యంలో చేపట్టిన తేనెటీగల పెంపకం శిక్షణా కార్యక్రమం ఒక మైలురాయిగా నిలిచింది. సీసీఆర్ కార్యక్రమం కింద మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, త్రిపుర సహకారంతో 100 మంది మహిళలు ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకొని, మూడు రోజుల సమగ్ర శిక్షణను విజయవంతంగా పూర్తి చెసిన సందర్భంగా 2025 జూలై 25 శుక్రవారంన ఆర్.సి.ఓ.ఏ క్లబ్ రుద్రంపూర్ నందు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి జిఎం ముఖ్య అతిదిగా హాజారైనారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తేనెటీగల పెంపకం ప్రకృతి , పంటల రక్షకుడు మరియు తేనె అనేది ఆరోగ్యాన్ని కాపాడే సహజ ఆహార పదార్థం మాత్రమే కాకుండా ప్రతిరోజు మన ఆరోగ్య జీవన శైలికి ఎంతో తోడ్పడుతుందని తేనెటీగల పరాగసంపర్కం (పోలినేషన్ ) ద్వారా వ్యవసాయ పంటల దిగుబడి పెరుగుతుందని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుంది, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో తేనెటీగల పాత్ర అనివార్యం, అందువల్ల ఈ వ్యవసాయ పద్ధతి ప్రకృతితో మమేకమయ్యే ఒక సుస్థిర మార్గం అన్నారు.అలాగే ఈ శిక్షణ ద్వారా మహిళలు, తమ ఇళ్ల వద్దే తేనెటీగల పెంపకం చేసి అదనపు



ఆదాయాన్ని పొంధి ఆర్థికంగా స్వావలంబన సాధించగలరని కుటుంబాలను అభివృద్ధి చేసి, సమాజానికి మార్గదర్శకులుగా నిలవగలరని, శిక్షణా కార్యక్రమం పూర్తైన తర్వాత, అన్ని లబ్ధిదారులకు ఉచితంగా తేనెటీగల పెంపక బాక్స్ మరియు అవసరమైన కిట్ (ఫేస్ ప్రొటెక్షన్ మాస్క్ , గ్లోవ్స్ , బీ హ్యాండ్లింగ్ ఎక్విప్మెంట్ బాక్స్ ) అందజేయబడుతుందని, అదనంగా ఏవైనా సందేహాలు లేదా సూచనల కోసం, మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ బృందం రెండు సంవత్సరాల పాటు నిరంతర మార్గదర్శకత్వం సాంకేతిక సహాయాన్ని అందిస్తుందని, లబ్ధిదారులకు సులభంగా సేవలు అందించడానికి మన ప్రాంతంలో వారి ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని తెలియజేసారు.అలాగే ఈ కార్యక్రమం



మహిళలకు ఉపాధి మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం గౌరవప్రదమైన జీవన విధానాన్ని ఉపాధిని మాత్రమే కాకుండా, వారి జీవితాలను సుస్థిరత, గౌరవం ఆత్మవిశ్వాసంతో నింపుతుందని మాకు గట్టి నమ్మకం కూడా అందిస్తుంధన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా ఎస్ బో టు జి ఎం జి.వి. కోటి రెడ్డి, ఏజీఎం(ఎఫ్ %ఒ%ఏ ) కె. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివై పిఎం జి. హరీష్, రాజ్వాలియా మాలిక్ మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ (ట్రైనర్) మహిళా అభ్యర్థులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలి...


ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి.

**నాగర్ కర్నూల్ జులై 25( స్కై న్యూస్)** ఇటీవల కురుస్తున్న వర్షాలకు మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా కేంద్రంలోని 10 మరియు 24 వార్డులలో వర్షపునీరు ఇంటలోకి చేరుకొని తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి దృష్టికి మాజీ కౌన్సిలర్లు బాదం సునీత నరేందర్ తోపాటు 24వ వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్ తీసుకురావడంతో శుక్రవారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తో పాటు సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పరిస్థితి ఇలా నెలకొని ఉంటే ఎలా అని వెంటనే మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగునీరు కాలనీలలోకి ప్రవేశించకుండా ఎప్పటికప్పుడు అండర్ డ్రైనేజీ సిస్టం అధికారులు వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని మునిసిపల్ అధికారులకు సూచించారు కాలనీలలో ప్రజలు ఇటీవల



కురిసిన వర్షాలకు తాము ఎదుర్కొన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు వెంటనే కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం జరుగుతుందని వాటిని యుద్ధ ప్రాతిపదికన ఖర్చు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు కార్యక్రమంలో పలు వార్డుల మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# ఉమ్మడి జిల్లాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పర్యటనలు...



**నాగర్ కర్నూల్ జులై 25 (స్కై న్యూస్)** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ప్రముఖ న్యాయవాది రామచంద్రరావు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించనున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు తెలిపారు 26 మరియు 27 తేదీలలో ఉమ్మడి జిల్లాలో ఆయన పర్యటన చేయనున్నట్లు తెలిపారు. నేడు శనివారం హైదరాబాదు నుండి బయలుదేరి షాద్ నగర్ కు చేరుకుంటారని అక్కడ ఘనస్వాగతం అనంతరం అల్పాహారం అనంతరం బాలానగర్లో నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతారని అనంతరం జడ్చర్ల మీదుగా పాలమూరుకు చేరుకుంటారని రాష్ట్ర కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి వివరించారు. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఆయనకు స్వాగతం పలుకుతారని అనంతరం ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రంలో పాత్రికేయుల సమావేశం అనంతరం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ముగించుకుంటారని అదేవిధంగా మరికల్ మీదుగా నారాయణపేటకు చేరుకుంటారని వీరికి మరికల్ వద్ద ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని తెలిపారు నారాయణపేట నుండి జోగులాంబ గద్వాల జిల్లాకు చేరుకుంటారని అక్కడే బస చేస్తారని మరుసటి రోజు ఆదివారం ఉదయం కార్యకర్తల సమావేశం తో పాటు పాత్రికేయుల సమావేశం నిర్వహిస్తారని గద్వాల నుండి 10:15 నిమిషాలకు వనపర్తికి చేరుకోనున్నట్లు కార్యక్రమంలో పెబ్బేరు నుండి ఘన స్వాగతం పలుకుతారని తెలిపారు అనంతరం వనపర్తిలో సమావేశం మధ్యాహ్న భోజనంతోపాటు పాత్రికేయుల సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 27న మధ్యాహ్నం మూడు గంటలకు వనపర్తి నుండి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటారని మార్గమధ్యంలో బిజినేపల్లి మండల కేంద్రం నుండి ఘన స్వాగతం పలకనున్నట్లు జిల్లా కేంద్రంలో పాత్రికేయుల సమావేశం తో పాటు ముఖ్య నేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు అనంతరం ఆమన్ గల్ మీదుగా హైదరాబాద్ చేరుకుంటారని ఆయన తెలిపారు

# పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది

## కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

## కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం..

**పాల్వంచ జులై 25 (స్కై న్యూస్ ):**కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్‌లో మరియు పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైంది. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు.ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగింది. కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారు. ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 కుటుంబ సభ్యుల



వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాం, అని శాసనసభ్యులు అన్నారు.కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టాం. అలాగే, కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశాం,అని తెలిపారు.ప్రభుత్వం



పేదవారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాం. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని కలెక్టర్ వెల్లడించారు.అనంతరం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేట మాడ్రన్ స్కూల్ కు టీవీ అందజేత





**నారాయణపేట జూలై 25( స్కైన్యూస్)** పేద విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని భీమ్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మాడ్రన్ స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం ఎల్.ఈ.డీ టీవీని శుక్రవారం పాఠశాలలో నిర్వాహకులకు ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రభుత్వ పాఠశాలలకు టీవీలను అందజేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం తమ ఫౌండేషన్ తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మక్క ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ తాజ్, మాడ్రన్ స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ ఖాదర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జకీర్ హుస్సేన్ తాజ్, ఫౌండేషన్ సభ్యులు గద్దం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, చల్లా వెంకటేష్, శివరాజ్, ఎం.సంతోష్, శ్రీనివాస్, నర్సింహ, వై.సంతోష్, నందుకుమార్, అశోక్, అనిల్, చామకూర నగేష్, నాగురావు, రాజు, రాజప్ప గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ఎఫెక్ట్..

# చౌదర్ గూడలో పర్మిషన్ లేని క్లినిక్ల ను సీజ్..!

## షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి

**షాద్నగర్ 25(స్కైన్యూస్ ):**చౌదరి గూడెం మండలంలోని ఓ ప్రైవేట్ క్లినిక్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉదంతంపై గత రెండు మూడు రోజుల నుండి రాజ్ న్యూస్ తదితర సోషల్ మీడియా గ్రూపులలో మరియు గురువారం రోజు నమస్తే న్యూస్ పేపర్లో ప్రచురితమైన కథనానికి, రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి. వెంకటేశ్వరరావు స్పందించారు. ఆదేశానుసారం. శుక్రవారం షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి మరియు కొందుర్గు పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమృత జోసెఫ్ మరియు హెల్త్ సిబ్బంది వెళ్లి చౌదరి గూడెం మండలంలోని లక్ష్మీ ప్రసన్న క్లినిక్ మరియు రమ్య క్లినిక్ లో పర్మిషన్ లేకుండా క్లినిక్ ను నడిపిస్తున్న విషయం పరిశీలించి షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ వి. విజయలక్ష్మి క్లినిక్ ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆ క్లినిక్ యజమానులకు వారి యొక్క క్వాలిఫికేషన్ సర్టిఫికెట్ల సహాయముతో, క్లినిక్ యొక్క పర్మిషన్ కోసము రంగారెడ్డి



జిల్లా డిఎం అండ్ హెచ్ ఆఫీసులో అప్లై చేసి పర్మిషన్ తీసుకుని క్లినిక్ ను ఓపెన్ చేసుకోవాల్సిందిగా డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. మరొకరు చంద్రకాంత్ అనే వ్యక్తి ఎలాంటి బోర్డు లేకుండా చికిత్స నిర్వహించడం గురించి తెలిసి అతని యొక్క కేంద్రాన్ని కూడా మూసి వేయడం జరిగిందని, ప్రథమ చికిత్స మాత్రమే చేస్తున్నానని అతను చెప్పె, ముందు బోర్డు రాసుకొని ప్రథమ చికిత్స



నిర్వహించుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగిందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు, పి హెచ్ ఎన్ లూయా, ఎం పి హెచ్ ఈ ఓ లు మున్వర్, శ్రీనివాసులు, మేల్ హెల్త్ అసిస్టెంట్ రాఘవులు మరియు అశ్వక్ పాల్గొన్నారు..

# అరుదైన ఘనత సాధించిన ప్రధాని నరేంద్రమోడీ..

ప్రధానిగా ఇందిరాగాంధీ రికార్డు బ్రేక్

**న్యూఢిల్లీ జూలై 25:**భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అరుదైన ఘనతను సాధించారు. నేటికి.. అనగా 2025, జులై 25 నాటికి ఎక్కువ కాలం దేశానికి ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు.వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా అధికారంలోకి వచ్చిన మోడీ.. నేటి వరకూ 4,078 రోజులు ఆ పదవిలో ఉన్నారు. దేశానికి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పనిచేసిన తొలివ్యక్తిగా తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నిలిచారు. తాజాగా మోడీ సాధించిన ఘనత గతంలో ఇందిరాగాంధీ పేరుపై ఉండేది. 1964 నుంచి 1977 మధ్యకాలంలో ఆమె 4077 రోజులు దేశప్రధానిగా పనిచేశారు.జవహర్ లాల్ నెహ్రూ ఆగస్టు 15,1947 నుంచి మే 27,1964 వరకు 16 సంవత్సరాల 286 రోజులపాటు దేశ ప్రధానిగా పనిచేశారు. ఈ రికార్డును ఇప్పట్లో ఎవరూ అధిగమించలేరని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కాగా.. మోడీ ప్రధాని కాకముందు 2001 నుంచి 2014 వరకు .. 14 సంవత్సరాలపాటు గుజరాత్ కు ముఖ్యమంత్రిగా పనిచేశారు.

# ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి డ్రగ్ ఇన్స్పెక్టర్

**జోగులాంబ గద్వాల,జులై24(స్కై న్యూస్):**గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని జిల్లా



నూతన డ్రగ్ ఇన్స్పెక్టర్ జి. వినయ్ కుమార్ గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

# అధికారులకు కోర్టు టెన్షన్

**హైదరాబాద్, జూలై 25:**రిజర్వేషన్ల సీలింగ్‌ను ఎత్తివేసేందుకు ప్రభుత్వం గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ ఇంకా పెండింగ్‌లోనే ఉన్నది. ఆర్డినెన్స్‌ను పూర్తి స్థాయిలో పరిశీలించిన గవర్నర్, లీగల్ ఒపీనియన్‌కు పంపించినట్లు సమాచారం. దీంతో ఆ ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్ కోసం ఉన్నతాధికారులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఆ సీలింగ్ తొలగిస్తేనే, రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతున్న నేపథ్యంలో, ఉన్నతాధికారులు తర్జన భర్జన పడుతున్నారు. హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతుండడంతో ఆఫీసర్లు టెన్షన్ పడుతున్నారు. ఒక వైపు సీఎం, సీఎస్‌లు ఫాలో అప్ చేస్తున్నా, ఆలస్యమైతే కోర్టు నుంచి తమకు సమస్యలు ఉంటాయనే భయం అధికారుల్లో ఉన్నది. కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కిందకు వస్తుందని సంబంధిత అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఆ ఆర్డినెన్స్‌లో ఎలాంటి చిక్కులు లేకుండా విత్ లీగల్ ఒపీనియన్లతో తయారు చేసి, గవర్నర్‌కు పంపించామని, అయినప్పటికీ ఆలస్యంపై సెక్రటేరియట్‌లోని ఉన్నతాధికారుల్లో టెన్షన్ మొదలైంది. కోర్టు విధించిన సమయం జూలై 25 వరకే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ క్లియర్ చేపించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా ఫోకస్ పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఏకంగా ఢిల్లీ నుంచి ఫాలో అప్ చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 30 రోజుల్లో పూర్తి చేయాలని జూన్ 24న హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. 90 రోజుల్లో (సెప్టెంబర్ నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని




కోర్టు ఆదేశించింది. దీంతో ప్రభుత్వం హడావుడిగా ఆ ప్రాసెస్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నది. కనీసం జూలై చివరి వరకైనా ఆర్డినెన్స్ ఆమోదం పొందేలా ప్రయత్నాలు చేస్తున్నారు. క్యాప్ తొలగిస్తేనే రిజర్వేషన్లు సాధ్యం? పంచాయతీ రాజ్ యాక్ట్ 2018 –29 ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సీలింగ్ ఉన్నది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఈ సీలింగ్ విధించామని గత ప్రభుత్వం స్పష్టం చేసింది. కానీ, పరిస్థితులను అనుగుణంగా రిజర్వేషన్లు మార్చుకోవచ్చున్న క్లాజ్ కూడా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీని ఆధారంగానే సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత కూడా రెండు మూడు రాష్ట్రాలు ఈ సీలింగ్‌ను తొలగించినట్లు చేసినట్లు ఓ అధికారి తెలిపారు. ఇప్పుడు తెలంగాణలోనూ పంచాయతీ రాజ్ చట్టంలోని రిజర్వేషన్ల సీలింగ్‌ను తొలగిస్తేనే, 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకే గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపారు. అది క్లియర్ కాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇవ్వనున్నది. ఆ జీవో కేవలం లోకల్ బాడీ రిజర్వేషన్లపై మాత్రమే ప్రస్తావిస్తుంది. విద్యా, ఉద్యోగాల్లో మాత్రం తప్పనిసరిగా రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లు క్లియర్ కావాల్సిందేనని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. తర్వాత ఏంటి? తెలంగాణ అసెంబ్లీ తీర్మానం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నది. అయితే, ఇది క్లియర్ అయ్యే ఛాన్స్ చాలా తక్కువేనని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. రాజకీయ మైలేజ్ కోణంలో అప్రూవల్ ఇవ్వకపోవచ్చనే చర్చ జరుగుతున్నది. అయితే, దీనిపై పార్లమెంట్, రాజ్యసభలో ఫైట్ చేసేందుకు కాంగ్రెస్ ఎంపీలు సిద్ధమయ్యారు. అంతేగాక వివిధ రాష్ట్రాల నుంచి పార్లమెంట్, రాజ్యసభలో ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీల మద్ధతునూ కూడగడుతున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర ప్రకటించిన జనగణనకు తెలంగాణ డేటా మోడల్‌గా పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వివరిస్తుంది. కానీ, కేంద్రం ఎలా స్పందిస్తుందనే దానికి ఉత్కంఠగా మారింది. అయితే, కేంద్ర 42 శాతం బిల్లుపై లైట్ తీసుకుంటే, ఢిల్లీలో పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి క్లియర్‌గా చెప్పారు. గతంలో నల్లచట్టాలను తెచ్చినప్పుడు కూడా బీజేపీ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించిందని, ప్రతిపక్షాలు తెచ్చిన ప్రెజర్‌తో వాటిని రద్దు చేసుకున్నట్లు వివరించారు. ఇప్పుడు కూడా తమకు ప్రత్యేక స్ట్రాటజీ ఉన్నదని, తప్పనిసరిగా 42 శాతం రిజర్వేషన్‌ను ఒప్పిస్తామని సీఎం ధీమాతో ఉన్నారు

## నిధుల విడుదల పట్ల
# గ్రామస్తుల సంబరాలు

**పెద్దపల్లి:** మండలంలోని సబ్బితం గ్రామంలోగల గౌరీ గుండాల జలపాతం అభివృద్ధికి రూ. 6 కోట్ల నిధులు విడుదల పట్ల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చందా శంకర్ మాట్లాడుతూ పూర్వకాలం నుండి ఈ జలపాతం వున్నా గత పదిహేళ్ల నుండి పూర్తిస్థాయిలో ప్రాచుర్యం



పొంది అనతికాలంలోనే పలు జిల్లాలనుండి ప్రతి నిత్యం పర్యాటకులు రావటం జరిగిందన్నారు. దీంతో సరైన వసతులు లేక పర్యాటకులు ఇబ్బందులు పడిన ఘటనలు వున్నాయని తెలిపారు. కాగా ప్రస్తుత ఎమ్మెల్యే విజయరామణ రావు గతంలో ఇచ్చిన హామీ మేరకు జలపాతం అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోనే ఒక మంచి పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్న సందర్భంగా సబ్బితం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ చంద శంకర్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేస్తూ భానసంచాలు పేల్చి,సీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు, పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణా రావు, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఎమ్మెల్యే చేసిన కృషిని పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకుడు కందుల అశోక్, నాయకులు నూనె రమేష్, సుద్దాల సతీష్, గంకిడి నారాయణ,మాదాసి రాజయ్య, చుంచు రాములు, కళ్లేపల్లి కిష్టయ్య, గాజుల అశోక్, మేడిపల్లి సంపత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా సంక్షేమమే
# ప్రభుత్వ ధ్యేయం

**జోగులాంబ గద్వాల, జూలై 25 (స్కై న్యూస్):**మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి,రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని



జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక,సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ జరుగుతుందని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తోందని అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా,రుణ భీమా కల్పనతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పాఠశాల నిర్వహణ, క్యాంటీన్లు,పెట్రోల్ బంకుల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్‌ల తయారీ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పనులు మహిళలకే అప్పగిస్తూ,వారికి ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు అందరూ తమలోని శక్తి,నైపుణ్యాలను, కళలను, సృజనాత్మకతను వెలికి తీసి అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.రేషన్ కార్డుల ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీతో పాటు, సంక్షేమ ఫలాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధరూర్ మండలం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, వ్యవసాయానికి నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయాలు,రోడ్లు, విద్యాభివృద్ధిపై కృషి జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ధరూర్ మండలంలో 632 మహిళా సంఘాల్లో 7000 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని,ఇంకా అనేక మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు,ఉపాధి అవకాశాలు,వడ్ల కొనుగోలు, యూనిఫామ్ స్టిచింగ్ వంటి పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు కూడా ఈ మండలానికి 800 మంది అరులైన వారికి మంజూరు చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు త్వరగా పనులను ప్రారంభించి నిర్మాణం చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా ధరూర్ మండలానికి 600 పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పరిష్కారం కల్పించబడుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలనలో తీసుకున్న ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు పెట్రోల్ బంకులు,సోలార్ ప్లాంట్లు వంటి పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని,తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.4.70 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు,రూ. 49.41 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు,నాలుగురు మహిళా సభ్యురాలు మరణిస్తే వారి కుటుంబానికి బీమా చెక్కులను, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు,మహిళా సంఘాల సభ్యులు,మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సమాజ శ్రేయస్సు పర్యావరణ పరిరక్షణ లోనే ఉంది...

జమాతే ఇస్లామి హింద్ జాతీయ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్

**కొత్తగూడెం జూలై 25 (స్కై న్యూస్ ):**అభివృద్ధి సమాజ హితం కోసం కావాలి, అభివృద్ధి పేరుతో పర్యావరణానికి హాని కలిగించే రాదు అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భం గా మధ్యాహ్నం కొత్త గూడెం కార్పొరేషన్ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మస్జిద్ ఎ అలి ఆయన ప్రసంగిస్తూ సమాజానికి హాని కలిగించకుండా జీవించడమే నిజమైన దైవ భక్తి అని అన్నారు. జీవకోటి మనుగడకు ఆధారమైన నీటిని కలుషితం చేయకుండా, పర్యావరణ పరిరక్షణకు మూలం అయిన చెట్లను పెంచాలని కోరారు.1500 సంవత్సరాల క్రితం అవతరించిన ఖురాన్ లో సృష్టి కర్త సృష్టిని సమతుల్యం గా సృష్టించినాడని ఆ సమతుల్యత ను భంగం కలిగించ రాదని హెచ్చరించడం జరింగింది. భూమి మీద ఒక మొక్క నాటితే స్వర్గం లో దైవం మీకోసం ఒక మొక్క నాటుతాడని, నాటిన చెట్టు వల్ల పశుపక్ష్యాదులు, మనుషులు లబ్ది పొందినంత కాలం మీ ఖాతా లో పుణ్యాలు వ్రాయబడుతాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువత ఆరోగ్య కరమైన జీవితం కోసం మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మౌలానా, మస్జిద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్( బాబా), జావిద్, మస్తాన్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే
# సామాజిక న్యాయం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు,

**మహబూబ్ నగర్, జులై 25(స్కైన్యూస్):**కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పద్మజ గోపాల్ యాదవ్, రామకృష్ణ మరియు 14 వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్వ సత్యం ఆధ్వర్యంలో భారీగా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి గత 75 సంవత్సరాల కాలంలో ఎన్నడూ జరగలేదన్నారు. గత 16 నెలల కాలంలో సుమారు 260 కోట్ల రూపాయలతో మహబూబ్ నగర్ లో సమాంతరంగా అభివృద్ధి చేశామని , ప్రతి కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలను ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. ఎవరికి ఊహాకందని రీతిలో మహబూబ్ నగర్ లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎందరో ముఖ్యమంత్రులు బిసి రిజర్వేషన్ కోసం పోరాటం చేయలేదని కాని మన మహబూబ్ నగర్ బిడ్డ రేవంత్ రెడ్డి బిసి బిడ్డలకు రాజ్యాధికారం ఇవ్వాలి అని భావించి నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, క్యాబినెట్ లో చర్చించి ఆర్డినెన్సును చేసి కేంద్రానికి పంపించారని ఆయన చెప్పారు. బిసి రిజర్వేషన్ కోసం మానవ ప్రయత్నంగా ఎన్ని ప్రయత్నాలు చేయాలో వాటినన్నింటినీ ముఖ్యమంత్రి చేశారని ఆయన గుర్తు చేశారు. గత పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ పెద్దలు ముఖ్యమంత్రి పీఠాన్ని, పార్టీ అధ్యక్ష పదవిని ఎప్పుడైనా వదులుకున్నారా అని




ఆయన ప్రశ్నించారు. బిసి నాయకులను బిఆర్ఎస్ పార్టీ కనీసం గౌరవించలేదని ఆయన మండిపడ్డారు. కానీ కాంగ్రెస్ లో సామాజిక న్యాయం ఉంటుందని అందుకే ఒక దళిత నాయకుడైన మల్లికార్జున్ కార్గే గారిని పార్టీ జాతీయ అధ్యక్షులుగా , ఒక బిసి నాయకుడైన మహేష్ కుమార్ గౌడ్ గారిని రాష్ట్ర పిసిసి అధ్యక్షుడుగా నియమించిందని ఆయన చెప్పారు. గతంలో సైతం ఎందరినో బిసిలనే పిసిసి అధ్యక్షులుగా నియమించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారం తోటి, రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారం తోటి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా నిధులు తెచ్చి, మహబూబ్ నగర్ ను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకునే సువర్ణ అవకాశం మనకు రేవంత్ రెడ్డి గారి రూపంలో వచ్చిందని , కాబట్టి ప్రతి మహబూబ్ నగర్ బిడ్డ రేవంత్ రెడ్డి గారికి వెన్నుదన్నుగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గారు కూడా రేవంత్ రెడ్డి గారు బిసి రిజర్వేషన్ కోసం చేస్తున్న కృషిని కొనియాడారు అని, తెలంగాణ మోడల్ ను దేశం మొత్తం అనుకరిస్తుందని రాహుల్ గాంధీ గారు చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక చిన్న రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి గారు బిసి రిజర్వేషన్ కోసం ఆర్డినెన్సును చేయడంతో దేశం మొత్తం చర్చ జరుగుతోంది అని, ఆయన చెప్పారు . కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా రేవంత్ రెడ్డి గారికి అండగా ఉంది కాబట్టి అద్భుతమైన విజయం బిసి లకు 42% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలనే నిర్ణయం అని, రాహుల్ గాంధీ గారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో మన మహబూబ్ నగర్ కార్పోరేషన్ లో 60 స్థానాల్లో 60 స్థానాలను మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులు విజయం సాధించాలని అందుకు అనుగుణంగా మనందరం కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, అమరేందర్ రాజు, చల్వగాలి రాఘవేందర్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా,గంజి ఆంజనేయులు, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ఫయాజ్, అవేజ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సుధాకర్ రెడ్డి, బండి మల్లేష్, అజ్మత్ అలి, సిజె బెనహర్, ఏర్పుల నాగరాజు , క్రిస్టియన్ మైనారిటీ నాయకులు రవికుమార్, జేసిఆర్ , అక్బర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటే
# వారికీ పుట్టగతులు ఉండవు

కాంగ్రెస్ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్

**మహబూబ్ నగర్, జులై 25(స్కైన్యూస్):**వెనకబడిన కులాల వారిని స్థానికంగా రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వస్తున్న బీసీ రిజర్వేషన్లను ఈ రాష్ట్రంలో అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి బి ఆర్ ఎస్ కు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎనకబడిన కులాల కోసం చేపడుతున్న కార్యక్రమాలు దేశంలోని చర్చా జరుగుతుందన్నారు. కుల గణనను సమగ్రంగా సర్వే చేసి అధ్యయనం చేసిన తర్వాత బీసీ కులాలకు 42% స్థానిక సంస్థలు ,ఉపాధి, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు తీసుకువచ్చేందుకు పార్టీ తరపున అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ పార్టీ ఈ రాష్ట్రంలో అసెంబ్లీలో ఒక మాట బయట ఒక మాట మాట్లాడుతూ ప్రజలలో గందరగోళం సృష్టిస్తుందని ఆరోపించారు. ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. వారికి బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. 1970 నుంచి ముస్లిం రిజర్వేషన్లు




ఉన్నాయని రాజశేఖరరెడ్డి పాలనలో బీసీ కమిషన్ ద్వారా సమగ్ర సర్వే చేశామని ముస్లింలలో ఎస్సీ కులాల కన్నా వెనుకబడిన వారు ఉన్నారని తేలింది అన్నారు. గుజరాత్లో ముస్లింల వెనుకబడిన 70 కులాలకు బీసీల్లో చేర్చిన మోడీ నేడు దేశాన్ని పాలించినంత మాత్రాన ఎందుకు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని వారు ప్రశ్నించారు. సంచార కమిటీ రిపోర్టులు అత్యధికంగా పేదరికం ఉన్నది ముస్లింలే నండి వాళ్ళ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, పార్టీ సీనియర్ నాయకులు సత్తూరు చంద్రశేఖర్ గౌడ్ ,రాముడి యాదవ్, బాలస్వామి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఆవేద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాక...



**జోగులాంబ గద్వాల, జూలై 25 (స్కై న్యూస్):** డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాల పర్యటనలో భాగంగా నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్.రామచంద్రరావు నియామకం తర్వాత మొదటి సారిగా జోగులాంబ గద్వాల జిల్లాకు ఈనెల 27వ తేదీన రానున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు... ఈ నెల 27వ తేదీ ఉదయం 9:30 ని"లకు డీకే బంగ్లా లో మీడియా సమావేశం లో పాల్గొంటారని అన్నారు.. అనంతరం ఎస్ వి ఈవెంట్ 10:00గంటలకు ఏర్పాటుచేసిన మేధావుల సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారని,మరియు 10:30 ని"లకు బిజెపి కార్యకర్తల సమావేశం లో పాల్గొంటారని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు.. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెం దొడ్డి,వెంకటేశ్వర రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీనరసింహులు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్,మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీపాద రెడ్డి ,టి.శ్రీనివాసులు,బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు..

# టర్మినేట్ అయిన 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్లు

### ట్రైనీ ఉద్యోగుల పునర్నియామకానికి సింగరేణి యాజమాన్యం అంగీకారం

### డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో గుర్తింపు కార్మిక సంఘానికి, యాజమాన్యానికి మధ్య కుదిరిన ఒప్పందం

**సింగరేణి జూలై 25 (స్కై న్యూస్):**సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా జేఎంఈటీ చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ విషయంపై గురువారం (24 వ తేదీ) హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ జేఎంఈటీ లు విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. కాగా వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి తిరిగి ఉద్యోగాలు కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 2024 సంవత్సరం నవంబర్ లో జరిగిన డైరెక్టర్ పా స్థాయి నిర్మాణాత్మక సమావేశంలోనూ, ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలో ఛైర్మన్ స్థాయిలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలోనూ అజెండా అంశంగా చేర్చి చర్చించడం



జరిగింది. దీనిపై గత జూన్ 27వ తేదీన డైరెక్టర్ పా స్థాయిలో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించి ఒక ద్వైపాక్షిక అంగీకారానికి రావడం జరిగింది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడం జరిగింది.ఒప్పందం కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) డి.శ్రీనివాసులు, సింగరేణి సంస్థ తరఫున డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, జీఎం సి.పి.పి. ఎ.మనోహర్, జీఎం పర్సనల్ శ్రీమతి కవితా నాయుడు, హెచ్ ఓడి (ఎంఎస్) శ్రీ రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం తరఫున అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, నాయకులు కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్ది ఎల్లయ్య,వై.వి.రావు పాల్గొన్నారు ఒప్పంద విశేషాలు టర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ సర్వీసు విషయాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన వీరు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలని ఉంటుంది.

## భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెక్కుల అందజేత



**నారాయణపేట జూలై 25 (స్కైన్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని రైతులకు సాగు నీరందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జీ కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన 36 మంది రైతులకు నష్ట పరిహారం చెక్కులను స్థానిక ఆర్డీఓ రామచంద్రనాయక్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఇంత తక్కువ సమయంలో నష్టపరిహారం అందించలేదని, కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు ఇస్తున్న పరిహారాన్ని ఇంకా కొంత పెంచి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్న విస్తానని, సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం పెంచేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు. నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని పథకం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని ముఖ్యంగా భూములు కోల్పోయే రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.ఆర్డీఓ రామచంద్రనాయక్ మాట్లాడుతూ... నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు, ఇతర ఆస్తులు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూములు అందించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా శుక్రవారం భూములు కోల్పోయిన దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామానికి చెందిన 21 మంది రైతులకు 59.99 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను, అలాగే నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన 15 మంది రైతులకు రూ.52.15 లక్షల చెక్కులను శివకుమార్ రెడ్డి, ఆర్డీఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ కార్యాలయ ఏ.వో. అనిల్ కుమార్, తహసిల్దార్లు తిరుపతయ్య, వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్, డీటీ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో ఉన్న రైతంగాన్ని కాపాడాలంటే

# గిట్టుబాటు ధర చెల్లించాలి

**నారాయణపేట జూలై 25 (స్కై న్యూస్ )** శుక్రవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట జిల్లా ప్రథమ మహాసభలు జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సభలను ఏ ఐ పి కె ఎంస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణ ప్రారంభిస్తూ రైతులుసంక్షోభం నుండి బయట పడాలంటే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులనుఅమలు చేసి రైతు వ్యవసాయం పై పెట్టిన పెట్టుబడి పై 50%కలిపి ధర నిర్ణంచాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్, పెట్టుబడి దారులకు, సామ్రాజ్యవాదులకు దాసోహం చేస్తున్నాయన్నారు.దీనికి వ్యతిరేకంగా రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకొని రైతంగం సంఘటితం కావాలన్నారు. ముఖ్య వక్తగా హాజరైన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము, మాట్లాడుతూ దేశంలో 2014 లో బిజెపిపార్టీ అధికారంలోకి వస్తే స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చారు. దేశ రైతాంగం






కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ కోరుతూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. రైతు సంఘాల డిమాండ్ మేరకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. వీటిని అమలు చేయకపోగా దొడ్డిదారిన మళ్లీ కార్పొరేట్ అనుకూలమైనటువంటి నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లును ఆమోదింప చేసుకోవడం జరిగిందన్నారు. దేశంలో దాదాపు 54 శాతం ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలో నట్టే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.అనంతరం అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె స్) కార్యక్రమం–నిబంధనావలి వివరించారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)జిల్లా అధ్యక్షులు సి భగవంతు కార్యదర్శి బి. యాదగిరి,వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు సలీం, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె కాశినాథ్, ఎ ఐ యు కె స్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణయ్య, సహాయ కార్యదర్శి లు కొండ నర్సిములు,బి నారాయణ, బాలకృష్ణ, ఏ రాములు,సుభాష్, చెంద్రములు, తాయప్ప, టి యు సి టి. జిల్లా ఉపాధ్యక్షులు బి నర్సింహా, అరునోదయ జిల్లా అధ్యక్షులు టీ రాములు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, పి డి ఎస్ యు జిల్లాఅధ్యక్షులు సాయి కుమార్, నాయకులు హాజీ, అంజి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి

: ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జూలై 25 (స్కైన్యూస్)** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు.శుక్రవారంవార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మరికల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారులి. ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. గవర్నమెంట్ ఇచ్చిన ప్రతి ఆర్టికల్స్ ని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే పండగలకు అందరూ సిద్ధంగా ఉండాలనీ తెలిపారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 24లి7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై రాము, పోలీసు సిబంది ఉన్నారు.

# నూతన కళ్యాణ మండపానికి భూమి పూజ చేసిన రాజకుమారెడ్డి

**నారాయణపేట జిల్లా 25 (స్కైన్యూస్)** భక్తుల సౌకర్యార్థం దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజకుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతనపల్లి గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన కల్యాణ మండప నిర్మాణానికి దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వీరభద్రేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపం లేక ఎంతో మంది భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని గతంలో దేవాలయ నిర్వాహకులు తమను కోరారని, వారి విజ్ఞప్తి మేరకు కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే దేవాలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని నిర్మించి భక్తుల సౌకర్యార్థం అందుబాటులో






ఉంచుతామని పేర్కొన్నారు. పెళ్లిల సీజన్ లో ఇక్కడ భక్తులు వివాహాలు జరుపుకుంటారని, అలాంటి వారికి ఈ కల్యాణ మండపం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను దేవాలయ నిర్వాహకులు, పురోహితులు శాలువలతో సత్కరించి స్వామి వారి ఫోటోను బహూకరించారు. అంతకుముందు దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోడ్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, రాఘవేందర్ గౌడ్, చల్లా వెంకటేష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, నర్సింహ, శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్, విజయ్, రాజు, భక్తులు ధానప్ప, రాములు, వీరేష్, లాలప్ప, వెంకటయ్య, వెంకోబా, సిబ్బంది పాల్గొన్నారు.

## తీర్చిదిద్దడంలోక్రియాశీలకంగా వ్యవహరించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్.

**కల్వకుర్తి జూలై 25(స్కైన్యూస్)** విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రాథమిక దశలోనే బలమైన పునాది వేసేలా క్రియాశీలక పాత్ర పోషించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సూచించారు శుక్రవారం చారకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేందుకు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి వెలికి తీయాలని కోరారు. సమాజానికి బాధ్యతాయుతమైన విద్యార్థులను అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సూచించారు విద్యార్థుల సామర్థ్యాలను పెంచడానికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ప్రతిభ కలిగిన



విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఉస్తావంతమైన వాతావరణంలో భోజనం అందించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని చివరి రెండు నెలలు ప్రణాళికలు రచించడం వారికి బోధించడంతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కృషి చేయాలని కోరారు

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137